Happy Work Anniversary. 1St Year

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 284 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 04 అక్టోబర్ 2025 పేజీలు 8 : వెల 3/–ఒంగోలు

VOLUME : 02 ISSUE : 284 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 04 October 2025 PAGES : 8 PRICE : 3/-

# అమరావతిలో పనుల వేగవంతానికి ఎస్‌పీవీ...



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 03)

ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం అందించే పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. విజయవాడ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఈ పథకాన్ని సీఎం ప్రారంభిస్తారు. ఈ మేరకు పథకం ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశమై 20 అజెండా అంశాలపై చర్చించింది. ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్) పాలసీ 2024–29 అనుబంధ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవనరుల శాఖకు సంబంధించి వివిధ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కారవాన్ పర్యాటకానికి, అమృత్ పథకం 2.0 పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతిలో వివిధ పనుల వేగవంతానికి స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పీవీ) ఏర్పాటుకు ఆమోదముద్ర వేసింది. అమరావతి సహా రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలకు భూకేటాయింపుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. కుష్ఠు వ్యాధి పదం తొలగించేందుకు వీలుగా చట్టసవరణ చేయాలని నిర్ణయించింది. విద్యుత్ శాఖకు సంబంధించి పలు ప్రతిపాదనలకు, కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది.

## భారీ వర్షాల మృతులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు

ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలకు నలుగురు మృతి
సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష
మృతుల కుటుంబాలకు
రూ. 4 లక్షల చొప్పున నష్టపరిహారం
ఒడిశా వర్షాలతో వంశధార నదికి భారీగా వరద ప్రవాహం
ప్రజల భద్రత విషయంలో నిర్లక్ష్యం వద్దని
అధికారులకు సీఎం హెచ్చరిక



(షణ్ముఖ వెలుగు, అమరావతి, అక్టోబర్ 03)

ఉత్తరాంధ్ర జిల్లాలను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి. ఈ ప్రకృతి విపత్తు కారణంగా వేర్వేరు ఘటనల్లో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణమే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని ఆదేశించారు.

విశాఖపట్నం నగరంలోని కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో మరొకరు వర్షాల కారణంగా మృతి చెందినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

ప్రస్తుతం ఉత్తరాంధ్రలో వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎగువన ఉన్న ఒడిశా రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నదులకు వరద పోటెత్తుతోంది. వంశధార నదిలోకి 1.05 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా, గొట్టా బ్యారేజీకి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లి బ్యారేజీకి 44 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని శ్రీకాకుళం కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో –మిగతా 2లో

## వరద ముప్పు.. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి: మంత్రి అచ్చెన్న

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 03)

ఎగువన కురుస్తున్న వర్షాలతో పార్వతీపురం మన్యం జిల్లాలో నాగావళి, వంశధార నదుల్లో వరద ఉధృతి పెరుగుతోంది. నదీ పరివాహక ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. నదుల్లో వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో ఇన్‌ఛార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో ఆయన మాట్లాడి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. వరద ముప్పు దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. కంట్రోల్ రూమ్ సేవలతో పాటు అధికారులు అందుబాటులో ఉండాలని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. పరిస్థితిని ఎదుర్కొనేందుకు బృందాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని.. విపత్తు బృందాలు పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. విద్యుత్ –మిగతా 2లో



## ఇండియా జోలికొస్తే మీకే నష్టం.. అమెరికాకు పుతిన్ హెచ్చరిక

భారత్‌పై అమెరికా ఒత్తిడిని తీవ్రంగా విమర్శించిన రష్యా అధ్యక్షుడు
భారత్ ఎన్నటికీ తలవంచదని, అవమానాన్ని సహించదని స్పష్టీకరణ
ప్రధాని మోదీ తన స్నేహితుడని, ఆయన అలాంటి నిర్ణయాలు తీసుకోరని వ్యాఖ్య
అమెరికా హెచ్చరికలకు భయపడితే భారత్‌కు 10 బిలియన్ డాలర్ల నష్టమన్న పుతిన్
భారత్‌తో వాణిజ్య లోటును సరిచేస్తామని పుతిన్ హామీ



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,అక్టోబర్ 03)

రష్యాతో ఇంధన వాణిజ్యం తగ్గించుకోవాలంటూ భారత్‌పై అమెరికా తెస్తున్న ఒత్తిడిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భారత్ ఎన్నటికీ బయటి శక్తుల ఒత్తిళ్లకు తలొగ్గదని, అలాంటి అవమానాన్ని ఎప్పటికీ సహించదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో అమెరికా వెనక్కి తగ్గకపోతే –మిగతా 2లో

## ప్రపంచపటం నుంచి తుడిచేస్తాం జాగ్రత్త.. పాక్‌కు ఆర్మీ చీఫ్ వార్నింగ్



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,అక్టోబర్ 03)

ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టి హెచ్చరికలు చేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని ఇకనైనా ఆపకపోతే.. దాయాది భౌగోళిక, చారిత్రక అస్థిత్వమే ప్రమాదంలో పడుతుందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది వార్నింగ్ ఇచ్చారు. రాజస్థాన్‌లోని అనూప్‌గఢ్‌లోని ఆర్మీ పోస్ట్‌ను సందర్శించిన ఆయన.. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు.

"ఆపరేషన్ సిందూర్ 1.0సమయంలో మేం కాస్త సహనాన్ని ప్రదర్శించాం. కానీ, ఈసారి అలా జరగదు. పాక్ మళ్లీ రెచ్చగొడితే.. సిందూర్ 2.0 దెబ్బ తినాల్సిందే. భౌగోళిక చరిత్రలో ఉండాలనుకుంటారా? లేదా? అనేది ఆ దేశం ఆలోచించుకోవాలి. ప్రపంచపటంలో ఉండాలనుకుంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాల్సిందే.

లేదంటే చరిత్ర నుంచి తుడిచిపెట్టుకోవాల్సి వస్తుంది జాగ్రత్త" అని ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది గట్టిగా హెచ్చరించారు. అంతేగాక, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సైనికులను ఆదేశించారు. భారత్‌కు పశ్చిమాన ఉన్న సర్ క్రీక్ ప్రాంతంలో దాయాది సైన్యం చురుగ్గా కార్యకలాపాలను సాగిస్తున్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత సైన్యం –మిగతా 2లో

## ఆ కత్తిపై ట్రంప్ కన్ను.. కాదన్నందుకు ఉద్యోగిపై వేటు..

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,అక్టోబర్ 03)

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి పదవిలోకి వచ్చాక.. తాను అనుకొన్నది జరగకపోతే అస్సలు ఊరుకోవడం లేదు. దీనికి సంబంధించి తాజాగా మరో ఉదాహరణ వెలుగులోకి వచ్చింది. ఆయన కన్ను ఓ మ్యూజియంలోని పురాతన కత్తిపై పడింది. దానిని ఐరోపాలోని ఓ రాజుకు బహూకరించాలనుకొని.. కత్తి పంపించమని ఆ మ్యూజియంకు కబురుపెట్టారు. ఆ మ్యూజియం నిర్వాహకుడు అది అమెరికా చారిత్రక సంపద అని, తాను ఇవ్వనని తేల్చిచెప్పాడు. అంతే.. ఉద్యోగంలో ఉంటావా.. పీకిపారేయాలా –మిగతా 2లో



## ప్రపంచ దేశాలకు భారత్ దారిచూపుతోంది: బిల్ గేట్స్

భారత్‌పై ప్రశంసల వర్షం కురిపించిన బిల్ గేట్స్
ఆవిష్కరణల రంగంలో ఇండియా ఓ గ్లోబల్ లీడర్ అని కితాబు
'వికసిత భారత్ 2047' లక్ష్యానికి మద్దతుగా ప్రకటన
భారత పరిష్కారాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి మేలు చేస్తాయని వ్యాఖ్య
అమెరికాలోని సియాటిల్‌లో గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న గేట్స్‌ల



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,అక్టోబర్ 03)

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్ గేట్స్ భారత్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ఆవిష్కరణల రంగంలో భారత్ ఒక ప్రపంచ స్థాయి నాయకుడిగా నిలుస్తోందని, అనేక అభివృద్ధి –మిగతా 2లో

## మోదీ వర్కింగ్ స్టైల్‌పై డచ్ టెక్ దిగ్గజం ప్రశంసలు.. యూరప్ నేతలకు చురకలు!

ప్రధాని మోదీ పనితీరుపై డచ్ సెమీకండక్టర్ దిగ్గజం ఏఎస్ఎంఎల్ ప్రశంసలు
'ఇంకా ఏం చేస్తే బాగుంటుందో చెప్పండి' అని మోదీ అడిగారన్న కంపెనీ ఎగ్జిక్యూటివ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 03)



పెట్టుబడులు పెట్టే కంపెనీలతో మోదీ నేరుగా చర్చిస్తారని కితాబు

భారత ప్రధాని నరేంద్ర మోదీ పనితీరు, వ్యాపార అనుకూల వైఖరిపై ప్రపంచ ప్రఖ్యాత –మిగతా 2లో

## గగనతల రక్షణ వ్యవస్థ 'సుదర్శన చక్ర'ను తయారుచేస్తున్నాం: ఐఏఎఫ్ చీఫ్

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,అక్టోబర్ 03)

ఆపరేషన్ సిందూర్ సమయంలో ఐఏఎఫ్ సత్తా ఎలాంటిదో ప్రపంచం చూసిందని వాయుసేన అధిపతి ఏపీ సింగ్ తెలిపారు. భవిష్యత్తు సవాళ్లను అధిగమించేందుకు రక్షణరంగంలో స్వావలంభన కోసం 'సుదర్శన చక్ర' ను తయారుచేస్తున్నట్లు తెలిపారు. ఈ కవచంతో కీలకమైన వ్యవస్థలకు రక్షణ కల్పిస్తామని, దేశాన్ని శత్రు దుర్భేధ్యంగా తయారు చేస్తామని పేర్కొన్నారు. దీనికోసం ఇప్పటికే త్రివిధ దళాలు పనిని ప్రారంభించాయన్నారు. 2035 నాటికల్లా ఈ కొత్త భద్రతా వ్యవస్థ పనిచేయడం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని సూచించారన్నారు. ఇతర దేశాలతో ఘర్షణలు తలెత్తిన సమయాల్లో వాటిని ఎదుర్కోవాలి, పరిష్కరించుకోవాలనే విషయాలకు భారత్ ఆదర్శంగా ఉందన్నారు. ఒక స్పష్టమైన లక్ష్యంతో భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిందని..అది నెరవేరగానే ఘర్షణను నిలిపివేసిందని ఏపీ సింగ్ అన్నారు. ప్రపంచ దేశాలు ఈ విషయాన్ని భారత్ నుంచి నేర్చుకోవాలని సూచించారు. –మిగతా 2లో



## లాయర్ పేట సాయి బాబా ఆలయంలో అన్నసంతర్పణ నిర్వహించిన రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)**

ఒంగోలు లాయర్ పేట సాయిబాబా మందిరంలో రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, మన్యం ఫణికుమార్ దంపతులు విశేష పూజలు నిర్వహించారు. విజయ దశమి పునస్కరించుకొని ఒంగోలు లాయర్ పేట సాయి బాబా మందిరంలో భారీ అన్న సంతర్పణ ఘనంగా జరిగింది. రాష్ట్ర మాజీమంత్రి శిద్దారాఘవ రావు దంపతులు ఆద్వర్యంలో జరిగిన అన్న సంతర్పణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏటా యధాతధంగా విజయదశమి నాడు మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా శిద్దా రాఘవరావు దంపతులు బాబా చిత్ర పటానికి పూజలు నిర్వహించి స్వహస్తాలతో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. షిర్డీ సాయ బాబా ఆలయ కమిటీ సభ్యులు శిద్దా రాఘవరావు దంపతులకు స్వాగతం పలికి స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు, పుష్పమాలతో గౌరవించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వదాలు అందచేశారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు మాట్లాడుతూ సాయి బాబా ఆశీస్సులతో గత కొన్ని సంవత్సరాలుగా విజయ దశమి నాడు అన్న సంతర్పణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం మాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో షిర్డీ సాయి కల్చరల్ మిషన్ కమిటీ సభ్యులు మల్లాది వెంకట సుబ్బలక్ష్మమ్మ, శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ ప్రసాదరావు, గంజాం, విజయ శివ కుమార్, మెడా జయరాజ్, వాసు సాయి రాజ్, సాయిబాబా, చంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సాదా సీదాగా మండల సర్వసభ్య సమావేశం







**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 3)**

మార్కాపురం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ బండి. లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంగా కలసి పనిచేసి మార్కాపురం మండలాభివృద్ధికి తోడ్పాడాలని ఎంపీపీ కోరారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనేత్తిన సమస్యలను త్వరితగాతినా పరిష్కరించాలని తెలిపారు.కాలువల నిర్మాణానికి, మండలంలోని పలు గ్రామాల్లో సిమెంట్ కాంక్రీట్ రహదారులు, మురుగు నీటి కాలువల నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాల చెన్నయ్య, మండల అభివృద్ధి అధికారి భాగ్యవతి, అగ్రికల్చర్ ఏవో బుజ్జి భాయ్, మండల విద్యాశాఖ అధికారి నాయక్, పిఎసిఎస్ చైర్మన్ రామాంజిరెడ్డి, నాసర్‌రెడ్డి, మండల కన్వీనర్ కాకర్ల శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ మొత్తం వెంకటేశ్వర్లు,

## మొదటిపేజీ తరువాయి

### వరద ముప్పు.. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి: మంత్రి అచ్చెన్న

సరఫరాతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు. గాలులు, భారీ వర్షాల సమయంలో ప్రజలు బయటకు రావద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు.

### ఆ కత్తిపై ట్రంప్ కన్ను.. కాదన్నందుకు ఉద్యోగిపై వేటు..

అని ట్రంప్ కార్యవర్గం నుంచి ఫోనొచ్చింది. అయినా సరే నిర్వాహకుడు ఆ కత్తి కోసం తన ఉద్యోగాన్నే వదులుకొన్నాడు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెల బ్రిటన్ పర్యటనకు వెళ్లారు. ఈసందర్భంగా అక్కడి రాజు చార్లెస్‌కు బహూకరించేందుకు ప్రెసిడెంట్ డ్వైట్ డి ఐసన్‌హోవర్ లైబ్రరీ అండ్ మ్యూజియంలో పురాత ఖడ్గాల కలెక్షన్ నుంచి ఒక దానిని రాజుకు ఇవ్వాలని భావించారు. దీంతో విదేశాంగశాఖ రంగంలోకి దిగి ఆ కత్తిని అప్పగించాలని కోరింది. వాస్తవానికి ఆయన కోరిన ఖడ్గం ఐసన్‌హోవర్‌కు 1947లో బహుమతిగా లభించింది. అప్పట్లో ఆయన అమెరికాకు చీఫ్ ఆఫ్ ది ఆర్మీగా పనిచేసేవారు. అప్పటి హాలెండ్ రాణి విల్‌హెల్మిన దానిని బహూకరించారు. దీంతో ఆ ఖడ్గాన్ని ట్రంప్‌నకు అప్పగించేందుకు లైబ్రరీ నిరాకరించింది. అది అమెరికా ప్రజల ఆస్తి అని తేల్చిచెప్పింది. దీంతో చేసేదిలేక.. ట్రంప్ అలాంటి ఖడ్గం నమూనాను బ్రిటన్ రాజు చార్లెస్ కు బహూకరించారు. ఆ పర్యటనను ముగించి తిరిగివచ్చాక సదరు లైబ్రరీ డైరెక్టర్ టోడ్డ్ ఆరింగ్టన్‌కు వేధింపులు మొదలయ్యాయి. ట్రంప్ కార్యవర్గానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసినట్లు ఆయనపై ఆరోపణలు చెలరేగాయి. దీనిని ఆరింగ్టన్ ఖండించారు. తాను తప్పుగా ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. అయితే ఇటీవల ఆయనకు ఉన్నతాధికారులు ఫోన్ చేసి రాజీనామా చేయాలని లేకపోతే తొలగిస్తామని తేల్చిచెప్పారు. దీంతో ఆరింగ్టన్ రాజీనామా చేశారు. తనకు చరిత్ర, ఉద్యోగం అంటే చాలా ఇష్టమని ఆయన వాపోయారు.

**ఒత్తిళ్లకు భారత్ తలొగ్గదు.. ట్రంప్‌నకు పుతిన్ గట్టి కౌంటర్**

ఐసన్‌హోవర్ రెండో ప్రపంచ యుద్ధ సమయంలో మిత్ర సేనలకు ఐరోపాలో సుప్రీం కమాండర్‌గా వ్యవహరించారు. 1953 నుంచి 1961 వరకు అమెరికా అధ్యక్షుడిగా పనిచేశారు.

### ప్రపంచపటం నుంచి తుడిచేస్తాం జాగ్రత్త.. పాక్‌కు ఆర్మీ చీఫ్ వార్నింగ్

అప్రమత్తమై పాక్‌ను హెచ్చరిస్తోంది. నిన్న కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ పొరుగు దేశానికి వార్నింగ్ ఇచ్చారు. పాక్ వక్రబుద్ధి చూపిస్తే.. చరిత్ర, భౌగోళిక పరిస్థితులు మారిపోవచ్చని అన్నారు.

### గగనతల రక్షణ వ్యవస్థ 'సుదర్శన చక్ర'ను తయారుచేస్తున్నాం: ఐఏఎఫ్ చీఫ్

**పాక్ కుట్రలకు టార్గెట్.. రాణ్ ఆఫ్ కచ్..!**

ఆపరేషన్ సిందూర్ సమయంలో త్రివిధ దళాల సమన్వయంతో పాక్‌కు చెందిన పది ఫైటర్ జెట్ విమానాలను ధ్వంసం చేశామన్నారు. వాటిలో ఎఫ్-16, జేఎఫ్ -17 యుద్ధ విమానాలు కూడా ఉన్నట్లు తెలిపారు. శత్రువుల స్థావరాలను గురిచూసి కొట్టడంతో పాక్‌లోని ఉగ్రస్థావరాలతో పాటు రాడార్ వ్యవస్థలు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రన్‌వేలు, హ్యాంగర్‌లు, యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయని ఏపీ సింగ్ అన్నారు. ఆ దేశంలోని దాదాపు 300 కి.మీ.ల లక్ష్యాలను ఛేదించి భారత సైన్యం పాక్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టిందన్నారు. ఆపరేషన్ సమయంలో కేంద్రం సైన్యానికి పూర్తి స్వేచ్ఛనివ్వడంతో మన సైన్యం శత్రుదేశానికి చుక్కలు చూపించిందని పేర్కొన్నారు. దీంతో కాల్పుల విరమణపై పాక్ కాళ్ల బేరానికి వచ్చిందన్నారు. ఈ విషయంలో మరెవరి జోక్యం లేదని.. ఇస్లామాబాద్ కోరడంతోనే తాము కాల్పుల విరమణకు అంగీకరించామని తెలిపారు. భవిష్యత్తులో పాకిస్థాన్ మళ్లీ దుస్సాహసానికి ఒడిగడితే భారత సైన్యం చేతిలో చావుదెబ్బ తప్పదని హెచ్చరించారు.

### ప్రపంచ దేశాలకు భారత్ దారిచూపుతోంది: బిల్ గేట్స్

చెందుతున్న దేశాలకు మార్గదర్శకంగా ఉందని ఆయన కొనియాడారు. భారత పరిష్కారాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను మెరుగుపరిచే శక్తిని కలిగి ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.అమెరికాలోని సియాటిల్‌లో భారత కాన్సులేట్ జనరల్, బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ సంయుక్తంగా మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా ఓ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి హాజరైన బిల్ గేట్స్ మాట్లాడుతూ... "ఈ రోజు భారత్ ఆవిష్కరణల్లో గ్లోబల్ లీడర్‌గా ఉంది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను కాపాడి, మెరుగుపరిచే పరిష్కారాలను అందిస్తోంది. 'వికసిత భారత్ 2047' లక్ష్య సాధనలో భారత్‌తో మా భాగస్వామ్యం కొనసాగుతుందని ఆశిస్తున్నాం" అని తెలిపారు. గాంధీజీ ఆశయాలైన సమానత్వం, గౌరవం తమ ఫౌండేషన్ పనికి పునాది వంటివని గేట్స్ పేర్కొన్నారు.

ఈ వేడుకల్లో భారతీయ సంస్కృతి, కళలు, సంప్రదాయ వంటకాలను ప్రదర్శించారు. వాషింగ్టన్, సియాటిల్ నగర ప్రభుత్వాల నుంచి సీనియర్ నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో 'ప్రస్తుత ప్రపంచంలో గాంధీ విలువల ప్రాముఖ్యత' అనే అంశంపై యూఎస్ గ్లోబల్ సెక్యూరిటీ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు జొనాథన్ గ్రానోఫ్ ప్రత్యేక ప్రసంగం చేశారు.

అంతకుముందు, బెల్వ్యూ పబ్లిక్ లైబ్రరీ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి, సియాటిల్ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. వాషింగ్టన్ స్టేట్ సెనేటర్ వందనా స్లాటర్ పుష్పాంజలి ఘటించారు. సియాటిల్, బెల్వ్యూ నగరాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భారత-అమెరికన్ సమాజం పాల్గొంది. ఈ సందర్భంగా చిన్నారులు గాంధీజీకి ఇష్టమైన భజన గీతాలను ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని భారత కాన్సులేట్ కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది.

### భారీ వర్షాల మృతులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు

సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వర్షాల వల్ల విరిగిపడిన చెట్లలో 90 శాతం వరకు తొలగించి, రహదారులను పునరుద్ధరించినట్లు చెప్పారు. అదేవిధంగా, ప్రభావిత జిల్లాల్లో 90 శాతం విద్యుత్ సరఫరాను తిరిగి అందుబాటులోకి తెచ్చినట్లు కలెక్టర్లు నివేదించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సహాయక చర్యల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని ముఖ్యమంత్రి అధికారులను గట్టిగా హెచ్చరించారు.

### ఇండియా జోలికొస్తే మీకే నష్టం.. అమెరికాకు పుతిన్ హెచ్చరిక

ఆ దేశ ఆర్థిక వ్యవస్థకే భారీ నష్టం తప్పదని గట్టిగా హెచ్చరించారు.రష్యాలోని సోచి నగరంలో జరిగిన వాల్డాయ్ అంతర్జాతీయ చర్చా వేదికలో పుతిన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి భారత్ సహా 140 దేశాల నుంచి భద్రతా, భౌగోళిక రాజకీయ నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ "భారత్‌తో మాకు ఎలాంటి సమస్యలు లేవు, ఎటువంటి ఉద్రిక్తతలు తలెత్తలేదు. ప్రధాని నరేంద్ర మోదీ నా స్నేహితుడు. ఆయన నాయకత్వంలో భారత్ ఎవరి ఒత్తిళ్లకూ లొంగదు. అమెరికా మాట విని రష్యా నుంచి ఇంధనం కొనడం ఆపేస్తే భారత్ దాదాపు 9 నుంచి 10 బిలియన్ డాలర్ల వరకు నష్టపోవాల్సి వస్తుంది" అని వివరించారు.

అమెరికా చర్యలు ఆ దేశానికే నష్టం కలిగిస్తాయని పుతిన్ హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగిపోతాయని అన్నారు. ఇది అమెరికా ఫెడరల్ రిజర్వ్‌పై ఒత్తిడి పెంచి, వడ్డీ రేట్లను అధికంగా ఉంచేలా చేస్తుందని, తద్వారా అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగిస్తుందని విశ్లేషించారు.

**వాణిజ్య లోటుపై హామీ**

భారత్ భారీగా ముడి చమురును దిగుమతి చేసుకోవడం వల్ల ఏర్పడిన వాణిజ్య అసమతుల్యతను సరిచేసేందుకు చర్యలు తీసుకుంటామని పుతిన్ హామీ ఇచ్చారు. "భారత్ నుంచి వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలను అధికంగా కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నాం" అని ఆయన తెలిపారు. డిసెంబర్ నెలలో జరగనున్న తన భారత పర్యటన కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పుతిన్ పేర్కొన్నారు.

**అమెరికా ద్వంద్వ నీతిపై విమర్శ**

ఇదే సమయంలో అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ నీతిని పుతిన్ ఎండగట్టారు. "అణు విద్యుత్ కోసం అమెరికాకు పెద్ద మొత్తంలో ఇంధనం అవసరం. వారికి యురేనియం సరఫరా చేస్తున్న దేశాల్లో రష్యా రెండో స్థానంలో ఉంది. ఓ వైపు మా నుంచి యురేనియం కొనుగోలు చేస్తూ, మరోవైపు ఇంధన వాణిజ్యం విషయంలో భారత్‌పై ఒత్తిడి తేవడం అమెరికా ద్వంద్వ వైఖరికి నిదర్శనం" అని ఆయన విమర్శించారు.

### మోదీ వర్కింగ్ స్టైల్‌పై డచ్ టెక్ దిగ్గజం ప్రశంసలు.. యూరప్ నేతలకు చురకలు!

సెమీకండక్టర్ల తయారీ సంస్థ ఏఎస్ఎంఎల్ ప్రశంసల వర్షం కురిపించింది. పెట్టుబడుల విషయంలో ప్రధాని మోదీ చాలా చొరవ తీసుకుంటారని, కంపెనీల అభిప్రాయాలకు ఎంతో విలువ ఇస్తారని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఫ్రాంక్ హీమ్స్‌కెర్క్ కొనియాడారు.బ్రస్సెల్స్‌లో జరిగిన ఓ వాణిజ్య సదస్సులో ఆయన మాట్లాడుతూ తమ కంపెనీ సీఈవో క్రిస్టోఫ్ ఫౌకేతో ప్రధాని మోదీ దాదాపు రెండు గంటల పాటు సమావేశమయ్యారని గుర్తుచేశారు. ఆ సమావేశంలో మోదీ కేవలం తాము చెప్పింది వినడమే కాకుండా, "మీరు చాలా స్నేహపూర్వకంగా మాట్లాడుతున్నారు. మేం ఇంకా మెరుగ్గా ఏం చేయాలో సూటిగా చెప్పండి" అని అడిగారని హీమ్స్‌కెర్క్ వెల్లడించారు. మోదీ నిక్కచ్చి వైఖరి తమను ఆకట్టుకుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా యూరప్ దేశాల నేతల పనితీరును ఆయన పరోక్షంగా విమర్శించారు. "యూరప్‌లో ఒక కమిషనర్‌తో భేటీ అవడం కంటే అమెరికాలోని వైట్‌హౌస్‌లో ఓ సీనియర్ అధికారిని కలవడమే చాలా సులభం" అని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే, పెట్టుబడులు పెట్టే కంపెనీలతో నేరుగా కూర్చుని మాట్లాడటం ఎలాగో యూరప్ రాజకీయ నాయకులు ప్రధాని మోదీని చూసి నేర్చుకోవాలని ఆయన సూచించారు.

భారత్ సెమీకండక్టర్ల తయారీ రంగంలో విప్లవాత్మక అడుగులు వేస్తున్న తరుణంలో ఏఎస్ఎంఎల్ వంటి దిగ్గజ సంస్థ నుంచి ఈ ప్రశంసలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే 'మేడ్ ఇన్ ఇండియా'లో భాగంగా ఇస్రో తయారుచేసిన 'విక్రమ్' చిప్‌ను ప్రధానికి అందించారు. ఈ ఏడాది చివరి నాటికి దేశీయంగా తయారైన చిప్‌లు మార్కెట్లోకి వస్తాయని మోదీ ప్రకటించారు. 2021లో కేంద్ర ప్రభుత్వం రూ. 76,000 కోట్లతో 'ఇండియా సెమీకండక్టర్ మిషన్' ప్రారంభించిన విషయం తెలిసిందే.

## వేలూరు, టి సల్లూరులో పొలం పిలుస్తుంది

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 3)**




పొదిలి మండలంలోని వేలూరు, టీ సల్లూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలపై 12 శాతం నుండి 5 శాతం కి జీఎస్టీ తగ్గింపులు చేయడం జరిగిందని , రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని వ్యవసాయానికి సంబంధించినటువంటి ట్రాక్టర్లు అదే విధంగా వాటి పరికరాలు మరియు బిందు సేద్య పరికరాలు (డ్రిప్ )కొనుగోలు చేసుకోవడానికి మంచి అవకాశం కల్పించడం జరిగింది. కావున ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రైతులకు తెలిపారు. ఖరీఫ్ , రబీ 2025-26 సీజన్లో ప్రభుత్వం జీవో నెం. 740 ప్రకారం బ్లాక్ బర్లీ పొగాకు సాగును నిషేధంచడమైనది కావున ఏ రైతు కూడా ఆ పొగాకు ను సాగు చేయకూడదు అని ఆయన తెలిపారు. ఖరీఫ్ 2025లో సాగు చేస్తున్న ప్రతి పంటను ఈ పంట నమోదు ప్రక్రియ లోనికి తీసుకొని రావాలి వ్యవసాయ, ఉద్యాన ,పట్టు పరిశ్రమ చెందిన పంటలు సామాజిక వనాలు సోషల్ ఫారెస్ట్ అయిన పంటలను ఈ పంట నమోదు లో తప్పనిసరిగా నమోదు చేయించుకొని అన్ని ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు రాయితీలకు ఈ పంట నమోదు ప్రామాణికమని దీన వలన రైతులకు ఉప యోగాలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు. కంది పంటలో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుల దుర్గారావు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.




## జిల్లాలో ఎయిడ్స్ వ్యాధి పై విస్తృత ప్రచారం కల్పించాలి జిల్లా కలెక్టర్ వి వినోద్‌కుమార్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, అక్టోబర్ 3)**

జిల్లాలో ఎయిడ్స్ వ్యాధిపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ఆరోగ్య ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరికీ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యపరమైన వైద్య పరీక్షలు చేయించుని ఆరోగ్యంగా ఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం




# ప్రోటోకాల్ పాటించని అధికారులు

### జిల్లా స్థాయి సమావేసం ఫ్లెక్సీలో కనిపించని వైసీపీ ప్రజాప్రతినిథులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

ఓ వైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాన్‌లు పార్టీలకు అతీతంగా అందరికి అందజేస్తున్నారు. అదే విధంగా ప్రోటోకాల్ విషయంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ నియమనిబంధనలు దిక్కరించదు. (తరువాయి 4లో...)

# రాష్ట్రంలో పెట్టుబడుల పై పారిశ్రామికవేత్తలతో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి భేటి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా రెండవరోజు రాష్ట్రానికి పెట్టుబడుల సాధన, పరిశ్రమల ఏర్పాటు లక్ష్యంగా అధికార బృందంతో కలిసి పలువురు పారిశ్రామికవేత్తలు, దిగ్గజ సంస్థల అధినేతలు, ప్రతినిధులతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ భేటి అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాల గురించి వారికి వివరించారు. విజనరీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలు, వివిధ పాలసీల గురించి తెలియజేసారు. రాష్ట్రంలో వివిధ రంగాలలో ముఖ్యంగా విద్యుత్, పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులకు పరిశ్రమలు ఏర్పాటుకు గల అవకాశాలను, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, రాయితీల గురించి వివరించి. అలాగే నవంబర్ 14,15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు హాజరు కావాల్సిందిగా ఫ్రాన్స్ (తరువాయి 4లో...)

# జీఎస్టీ తగ్గింపు ఫలాలు ప్రజలకు అందాలి

### వ్యాపారులు, చార్టెడ్ అకౌంట్లతో సమావేశంలో 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణల ప్రభావం వల్ల ప్రయోజనాలు ఏమిటి, ఆ ప్రయోజనాలు ఏవిధంగా ప్రజలకు బదలాయింపు జరగాలి, వినియోగదారుల కొనుగలు శక్తి ఎలా పెరుగుతుంది, దేశ ఆర్థిక వ్యవస్థ పైన సానుకూల ప్రభావం ఎలా ఉంటుంది అనే అంశాల గురించి ప్రజలకు మరియు వినియోగదారులకు జరిగే మేలు పైన అవగాహన కల్పించడానికి వాణిజ్య పన్నుల శాఖ అధికారులు శుక్రవారం ఒంగోలులోని కలెక్టరేట్‌లో నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథిగా ఇరవై సూత్రాల అమలు కమిటీ చైర్మెన్ లంకా దినకర్, అతిథులుగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ సత్య ప్రకాష్, డిఆర్‌ఓ ఓబులేసు, ఒంగోలు చార్టర్డ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తిరువాయి కుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దేవతు శ్రీరాములు, ఎస్టీపీ అసోసియేషన్ అధ్యక్షులు రోశయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణల నిర్ణయాలు సక్రమంగా అమలు చేసి వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు, సేవలు న్యాయమైన ధరకు అందేలా పర్యవేక్షించే వినియోగదారుల కమిషన్ వారు, కేంద్ర ప్రభుత్వ సంస్కరణల ఫలాలు అందించవలసిన అసలైన మాధ్యమం వస్తు సేవల ఉత్పత్తి, వర్తక వాణిజ్యం నెరిపే వారి కోసం ఏర్పడిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు, ఛార్టర్డ్ అకౌంటెంట్స్, అడ్వొకేట్లు, డాక్టర్లు, వినియోగదారులు హాజరైన ఈ జీఎస్టీ అవగాహన సదస్సు సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కు ముఖ్య అతిథిగా హాజరు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ రోజు దేశ ఆర్థిక ప్రగతి సాధనకు సేవలు అందించే సమక్షంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలను వినియోగదారులకు అందించాల్సిన భాద్యత వ్యాపారస్తుల నైతిక భాద్యత అయితే, కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యానికి తూట్లు పొడవకుండా పేద, మధ్య తరగతి ప్రజలకు అందవలసిన లాభం చేకూరుతుందో లేదో, వస్తువు సేవల నాణ్యత విషయంలో రాజీ పడకుండా అందుతున్నాయో లేదో చూడవలసిన భాద్యత జీఎస్టీ అధికారులు, వినియోగదారుల కమిషన్ వారిదన్నారు. అంటే కేంద్ర ప్రభుత్వం ఏ స్ఫూర్తితో సంస్కరణలు అమలు చేసి ప్రజలు, వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చడానికి నిర్ణయం తీసుకుందో ఆ విషయానికి ఇక్కడ ఉన్న అధికారులు అనుసంధానం అయ్యి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం నిర్ణయం ప్రకారం, సెప్టెంబర్ 22, 2025 నుండి అమలులోకి వచ్చేలా 4 కేటగిరీలు 5%, 12%, 18%, 28% నుండి వ 2 కేటగిరీలు 5%, 18%కి జీఎస్టీ రేట్లను పునర్వ్యవస్థికటించడం ద్వారా జీఎస్టీ సంస్కరణలను అమలు చేసినందుకు నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ సంస్కరణల వల్ల (తరువాయి 4లో...)

# ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయండి సార్...!?

### ప్రతి నెల ఆటో బాడుగకు రూ.350 చెల్లించలేను



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, అక్టోబర్ 3)

15 ఏళ్ల క్రితం ఒక కారు ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితమైన ఒక వ్యక్తి గాధ.... అతని పేరు బత్తిన శీను. యర్రగొండపాలెం పట్టణంలో ఇందిరమ్మ కాలనీ మూడో లైన్లో ఒక అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. తల్లిదండ్రులు ఐదేళ్ల క్రితం చనిపోవడంతో ఒంటరి జీవితాన్ని జీవిస్తున్నారు. అతనికి సేవలు చేసే వాళ్ళు ఎవరూ లేక నరకయాతన పడుతున్నారు. ప్రభుత్వం అందించే వికలాంగుల పింఛన్ రూ.6,000తో వైద్య ఖర్చులు, ఇంటి సరుకులతో జీవనాన్ని నెట్టుకొస్తున్నారు. అతని బాధను చూడలేక దివ్యాంగురాలు ఎల్ లక్ష్మి గత మూడు నెలల నుండి సహాయకురాలుగా ఉండి అతనికి సేవలు చేస్తుంది. ప్రతి నెల ప్రభుత్వం తనకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని తీసుకొని రావాలంటే నెలకు ఆటో బాడుగకు రూ.350 ఖర్చు అవుతుందని తన ఆవేదనను శుక్రవారం మీడియాకు తెలియజేశారు. ఇలా ప్రతి నెల డబ్బులు వెచ్చించి తీసుకురావడం ఇబ్బందిగా ఉందని, వచ్చే పింఛన్ డబ్బులు తన జీవనానికి సరిపోవని అన్నారు. గత ప్రభుత్వం వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ పంపిణీ చేశారని, ఇప్పుడు ఈ అవకాశం లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం 60 సంవత్సరాలు పైబడిన వారికి మార్గదర్శకాలతో కూడి ఇంటింటికి రేషన్ పంపిణీ చేస్తుందని, కానీ రేషన్ డీలర్లు తమకు రేషన్ అందించేందుకు ఇంటికి రాకపోవడంతో తమకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తన బాధను వ్యక్తం చేశారు. రాబోయే నెల నుండైనా తమ లాంటి వారికి ప్రభుత్వ సూచనలు పాటించి ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె వేడుకుంది.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి

### ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేసేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రాయోజిత కార్యక్రమాల అమలు పై పార్లమెంట్ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబుతో కలసి సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది. ఈ సమావేశంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, ఎంపిపిలు, జడ్పిటిసిలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో అమలు జరుగుచున్న జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ, పీఎం గ్రామీణ సడక్ యోజన, పీఎం ఆవాస్ యోజన కింద పేదలకు గృహాల మంజూరు, జల జీవన్ మిషన్ కార్యక్రమం అమలు, అమృత్ 1, 2 పథకాల ద్వారా ప్రజలకు త్రాగునీటి పథకాలు అమలు, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, పీఎం సూర్య ఘర్ పథకం అమలు తదితర లక్ష్యాల పురోగతి పై శాఖల వారీగా సమీక్షించడంతో పాటు గత సమావేశంలో చర్చించిన అంశాలపై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ చైర్మన్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా చేపడుతున్న దాదాపు 42 రకాల (తరువాయి 4లో...)

# జిల్లాలో సుమారు 6859 మంది ఆటో క్యాబ్ డ్రైవర్లకు లబ్ది



### మున్సిపల్ సేవలు ఇంకా మెరుగు పడాలి
### సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి
### ఎన్నికల క్లెయిమ్స్ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, అక్టోబర్ 3)

జిల్లాలోని 6 నియోజకవర్గాలలో నిర్వహించే ఆటో, క్యాబ్ డ్రైవర్స్ సేవ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా జిల్లాలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి స్థానిక జిల్లా కలెక్టర్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆటో, క్యాబ్ డ్రైవర్ సేవ, మున్సిపల్ సేవలు, ఎన్నికల క్లెయిమ్స్, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వంటి అంశాలపై రవాణాశాఖ, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అములు చేస్తున్న ఆటో,క్యాబ్ డ్రైవర్లు సేవ కార్యక్రమాలకు సంబంధించి జిల్లాలో 6 నియోజకవర్గాల లో స్థానిక ఎమ్మెల్యేల తో కలసి విజయవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో సుమారు 6859 మంది ఆటో క్యాబ్ డ్రైవర్స్ కు లబ్ది చేకూరుతుందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో రవాణాశాఖ మోటార్ ఇన్స్‌పెక్టర్‌లు అందుబాటులో ఉండి, ఆటో డ్రైవర్లుతో ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించాడం జరుగుతుందన్నారు. నియోజలవర్గాలలో జరిగే కార్యక్రమాలకు ఆటో క్యాబ్ డ్రైవర్స వారి కుటుంబాలని తీసుకురావడం జరుగుతుందని డిటిసి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. మున్సిపాలిటీలో జరుగుతున్న వివిధ రకాల సేవల కార్యక్రమాలకు సంబంధించి ఇంకా మెరుగుపడి రాష్ట్ర స్థాయిలో (తరువాయి 4లో...)

## ప్రోటోకాల్ పాటించని అధికారులు

కానీ శుక్రవారం జిల్లా స్థాయిలో రైతులకు కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ వలన జరిగే లాభాలపై అవగాహన కల్పించేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. అయితే ఈ సమావేశం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ప్రోటోకాల్ వివాదానినికి నాంది పలికింది. ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో సదరు బాధ్యత తీసుకున్న అధికారులెవరో తెలియదు కాని వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, యర్రగొండపాలెం, దర్శి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన తాటిపర్తి చంద్రశేఖర్, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఫొటోలను ముద్రించకపోవడం చర్చనీయాంశమైంది. జిల్లా స్థాయిలో నిర్వహించిన సమావేశంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో వైసీపీ జడ్పీ ఛైర్ పర్సన్, ఎమ్మెల్యేల ఫొటోలు కావాలనే తొలగించారా లేక అధికారుల అత్యుత్సాహమో తెలియాల్సి ఉంది....మరి ఈ వ్యవహారం పై జిల్లా కలెక్టర్ ఏ విధమైన చర్యలు చేపడతారో చూడాలి మరి...!

## రాష్ట్రంలో పెట్టుబడుల పై పారిశ్రామికవేత్తలతో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి భేటీ



దేశంలోని దిగ్గజ సంస్థల అధినేతలు, ప్రతినిధులకు ఆహ్వానం పలకిన మంత్రి రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా జరుగుతున్న ఫ్రాన్స్ దేశ పర్యటన పూర్తి ఫలవంతం అవుతుందని గొట్టిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు.

## జిల్లాలో సుమారు 6859 మంది ఆటో క్యాబ్ డ్రైవర్లకు లబ్ది

బాపట్ల జిల్లా మొదటి స్థానంలో ఉండేలా మున్సిపల్ అధికారులు సిబ్బంది పని చేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాలు, ఇంటింటి నుంచి చెత్త సేకరణ, చెత్త తొలగింపు, డ్రైనేజీ వంటి కార్యక్రమాల్లో ఇంకా మెరుగుపడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాలకు సంబంధించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగేలా వివిధ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇంటింటికి వెళ్లి జీఎస్టీ తగ్గింపు మరియు ఆదాకు సంబంధించి ప్రజలకు వివరించాలని, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో గ్రామ సచివాలయాల పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అప్ డేట్ చేయాలని, జిల్లాలోని వివిధ రకాల వ్యాపారస్తులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయుటకు జీఎస్టీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాలకు సంబంధించి షెడ్యూల్ తయారుచేసి షెడ్యూల్ ప్రకారంగా అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఎన్నికల క్లెయిమ్స్ సంబంధించి 256 పెండింగ్ ఉన్నాయని. వీటికి సంబంధించి ఫిజికల్ గా ఫారం కు నోటీస్ ఉండాలి, ఫారం నింపాలి సంతకం చేయాలన్నారు. 6, 7, 8 ఫారాలు పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఏఈఆర్‌ఓలను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ప్రభుత్వ అమలుపరుస్తున్న వివిధ పథకాలను పారదర్శకంగా అములు పరచాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుంచి డిఆర్‌ఓ, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, జిఎస్టీ నోడల్ అధికారి, యశ్వంత్, జిల్లా టూరిజం అధికారి నాగిరెడ్డి డిఎల్‌డిఓ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 3) ప్రకాశం జిల్లా పొదిలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఏ శ్రీనివాసరావు నియమితులయ్యారు. వేటపాలెం డిప్యూటీ ఎంపిడిఓగా బాధ్యతలు నిర్వహిస్తూ మొన్న జరిగిన పదోన్నతుల్లో ఆయన ఎంపిడిఓగా ఎంపికయ్యారు. జిల్లా పరిషత్ సీఈఓ ఉత్తర్వుల మేరకు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి సమావేశ మందిరంలో అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించి, అమలు చేయవలసిన పనుల పై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు.

# జీఎస్టీ తగ్గింపు ఫలాలు ప్రజలకు అందాలి





తగ్గిన ధరలకు సంబంధించిన మేలు వినియోగదారులకు అందేవిధంగా విషయ పరిజ్ఞాన్ని జీఎస్టీ, వినియోగదారుల కమిషన్ అధికారులు చార్టర్డ్ అకౌంటెంట్ల ద్వారా, ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారి ద్వారా ,స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ప్రజలకు చేర్చే ప్రక్రియకు మేము ప్రాధాన్యత ఇస్తున్నాము, క్షేత్రస్థాయిలో ప్రజలకు జీఎస్టీ సంస్కరణల పైన ప్రజలు, వినియోగదారుల స్పందన తెలుసుకునేందుకు, అవగాహన కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం " సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ " కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా జీఎస్టీ సంస్కరణలకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సానుకూల తీర్మానం చేసిన దేశంలో మొట్టమొదటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాల స్ఫూర్తి ప్రదాత ప్రధాని నరేంద్ర మోడీ మాత్రమే అన్నారు. ఈ రోజు ప్రధాని నరేంద్ర మోడీ జీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలను ప్రకటించిన తర్వాత, దేశంలోని 90% కుటుంబాలకు కొనుగోలు శక్తి పెరుగుతుంది. ప్రజలు వినియోగించే నిత్యావసర వస్తువులు మరియు సేవలపై వారి రోజువారీ జీవన వ్యయం తగ్గి వారి పొదుపు పెరుగుతున్న శుభసందర్భంగా దేశ ప్రజలు దసరా మరియు దీపావళి పండుగలకు ముందే దాబుల్ దమాకా మూడ్‌లో ఉన్నారు. సంస్కరణల వల్ల జీఎస్టీ నుండి పూర్తి వెసులుబాటుతో జీవిత ,ఆరోగ్య బీమా ఖర్చు నుండి భారీ మొత్తంలో పొదుపు సాధ్యమవుతుంది, ఆహారం, ప్రాణాలను రక్షించే మందులు, వైద్య పరికరాలు సున్నా లేదా 5%కి తగ్గించబడ్డాయి, పాఠశాల పిల్లలకు విద్యకు అవసరమైన పుస్తకాలు, ఇతర అవసరాల కోసం సున్నా లేదా 5%కి తగ్గించబడ్డాయి, వ్యవసాయ అవసరాల కోసం ట్రాక్టర్లు, నిర్మాణ అవసరాల కోసం సిమెంట్ ప్రస్తుత 28% నుండి 18కి తగ్గించబడ్డాయి, 1500 సీసీ కంటే తక్కువ ఉన్న వాహనాల ధరలు కూడా తక్కువ జీఎస్టీ కారణంగా బాగా తగ్గుతున్నాయి. ఇప్పుడిప్పుడు ఏ ఏ వస్తువుల పైన ప్రధాని నరేంద్ర మోడీ జీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు చేసిందో వాటి అమలు తాలూకు ప్రతిఫలం వినియోగదారుల నోటి ద్వారా బయటకు వస్తున్నాయి. మొదటి రోజు మధ్య తరగతి కుటుంబాలు వినియోగించే మారుతి చిన్న కారులను 30 వేలకు పైగా కొనుగోలు చేయడం ఒక రికార్డ్, ఇలా మిగతా బ్రాండ్ల కారుల మొత్తం అమ్మకాలు ఏంత ఉండవచ్చో ఊహించండి. అలా చుస్తే ప్రజల నిత్యావసర వస్తువులు పాలు, పెరుగు, నెయ్యి, ఇతర ఆహార వస్తువులు పైన లీటర్లు, కేజీల చొప్పున ఏంత విలువైన ధర తగ్గిందో అధికారులు చార్టులు తయారు చేసి ప్రజల ముందు ఉంచాలని ఆదేశించడం జరిగింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యొక్క ప్రధాన ఉద్దేశ్యం సులభతర వాణిజ్యం కోసం ఊతం ఇస్తూ జీఎస్టీ సంస్కరణలతో మన దేశంలోని సామాన్యులకు ప్రయోజనం చేకూర్చడం, సరసమైన ధరకు అవసరమైన వస్తువులు , సేవలను సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం.

**జీఎస్టీ ద్వారా ఇప్పటి వరకు కేంద్రం దోచుకుంది అన్న వారికి ఒక ప్రశ్న ?**

దోచుకునేది కేంద్రం ఐతే తెలంగాణ, తమిళనాడు ముఖ్య మంత్రులు స్పందించిన విధంగా రాష్ట్రాలకు నష్టం ఎందుకు వస్తుంది? జీఎస్టీలో ఎన్ని కాంపొనెంట్స్ ఉంటాయో రాష్ట్రాలకు ఎంత వాటా వస్తుందో ప్రతి ఒక్కరికి తెలవాలి? ఇప్పుడే కాదు, 2017లో జీఎస్టీ తెచ్చిన మొదట్లో కూడా జీఎస్టీ ద్వారా కొన్ని వస్తువులపై పన్నులు తగ్గుతున్నందున వచ్చే నష్టాన్ని కేంద్రమే భర్తీ చేయాలని అడగడం, కేంద్రం అంగీకరించడం అందరికీ గుర్తు చేయాలి? అప్పట్లో కేంద్రం విధించే సన్ వ్యాట్ (ఎక్సైజ్ సుంకం) పై రాష్ట్రాల వ్యాట్ గరిష్టంగా 17 శాతం ఉండేది. అది కూడా ఉత్పత్తి ధరం ఉత్పత్తి సుంకాల పై, అంటే ఉత్పత్తి ధరపై 18.5 శతం కంటె ఎక్కువే అయ్యేది. పన్నుల విధానం అవగాహణ ఉన్నవారికి తప్ప ఇది అంత సులభంగా అర్థమయ్యే వ్యవహారం కాదు కాబట్టి ప్రజలకు అవగాహన కల్పించడం మన బాధ్యత. వాస్తవం అర్థం కావాలంటే జీఎస్టీ రావడానికి ముందు గరిష్టంగా 31 శాతం ఉన్న పన్నులు 28 శాతానికి తగ్గాయి. అలాగే 18, 12, 5 శాతం పన్నులు ఉన్న వస్తువులపై కూడా జీఎస్టీ వచ్చాక కాస్తో కూస్తో ఉపశమనం కలిగింది.


**ఇప్పుడు ఎందుకు జీఎస్టీ తగ్గించారు:**

కేవలం జీఎస్టీ మాత్రమే కాదు, 2014 లో గరిష్ట ఆదాయ పన్ను పరిమితి 2.50 లక్షల రూపాయలు అయితే ఇప్పుడు 12.50 లక్షల రూపాయిలు అనే విషయం గుర్తు పెట్టుకోవాలి. సుపరిపాలనలో పన్నుల విధానం నిరంతర పర్యవేక్షణతో ప్రభుత్వాలు ఆదాయం పెంచుకుంటూ పన్నులను సాధ్యమైనంత మేరకు తగ్గించాలి, ప్రధాని నరేంద్ర మోడీ జీ అదే చేశారు. 2000 సంవత్సరం ముందు ఒక వస్తువు మరియు సేవలపైన రాష్ట్రానికొక అమ్మకపు పన్ను విధానం ఉన్నప్పుడు పన్ను పైన పన్ను కేస్కేడింగ్ పన్ను భారం అయ్యింది, 2000 సంవత్సరం తర్వాత వ్యాట్ విధానంలో ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ విధానం వచ్చి కొంత భారం తగ్గింది కానీ ఒకే వస్తువు లేదా సేవల మీద రాష్ట్రానికొక పన్ను శాతం ఉండడం వల్ల సులభతర వాణిజ్యానికి ఇబ్బందులు కొనసాగాయి. ఆ పరిస్థితులలో 2017 లో ఒకే దేశం ఒకే పన్ను అనే విధానంకు కట్టుబడి దేశం మొత్తానికి ఏ వస్తువు అయినా, సేవ అయినా ఒకటే పన్ను శాతం విధానంతో వస్తు సేవల పైన అప్పటి వరకు రాష్ట్రాలు గరిష్టంగా 30% పైగా విధించిన పన్నుల కన్నా తక్కువగా 28% పరిగణనలోకి కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. జీఎస్టీ మొదట అమలులోకి వచ్చినప్పుడు రేట్ల తగ్గింపు ప్రయోజనాన్ని ప్రజలకు అందించాలని 2017 లో జీఎస్టీ ప్రవేశపెట్టినప్పుడు బహుళజాతి కంపెనీలను కేంద్రం హెచ్చరిక జారీ చేసిన విషయం గుర్తు పెట్టుకోవాలి, అలాగే ఇప్పుడు కూడా జీఎస్టీ సంస్కరణలమేలు వినియోగదారులకు అందాలి. కొంతమంది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీ తీసుకున్న నిర్ణయన్ని ఇప్పటి వరుకు అధిక పన్నులు వేసి ఇప్పుడు తగ్గించారు అని వాదించే వారికి ఇదే మా సమాధానమన్నారు. 2 నుంచి 6 లక్షల కోట్లకి రక్షణ బడ్జెట్ డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి? స్వాతంత్ర్య వచ్చేక 60 ఏళ్ళల్లో 10 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఇస్తే 11 ఏళ్ళల్లో 13 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు దానికి డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి? 24 గంటలు విద్యుత్ సరఫరా చేసే విధమైన కొత్త విద్యుత్ ప్రాజెక్టులు డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి? 16000 గ్రామాలకు గత 6 ఏళ్ళల్లో కొత్తగా విద్యుత్ కనెక్షన్లు డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి? ఇంటింటికి మరుగుదొడ్లు డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి? గృహాలకు 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం, 2.5 లక్షల కమ్యూనిటీ టాయిలెట్లు నిర్మాణం గత 11 సంవత్సరాలుగా పూర్తి అయ్యాయి. పేదలకు కొత్తగా ఇల్లు కట్టుకుంటే 2.5 లక్షల సబ్సిడీ డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి? దేశంలో 3.50 కోట్ల గృహాలు పీఎంఏవై క్రింద పూర్తి అయ్యాయి, మరో 1 కోటి గృహాలు 2029 కి లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. రోజుకి 34 కిలోమీటర్లు జాతీయ రహదారి నిర్మాణం డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి? గరీబ్ కల్యాణ్ అన్న యోజన 80 కోట్ల మందికి ఉచిత బియ్యం 2021 నుండి ఇస్తున్నాం, ఇప్పటికీ దాదాపు 4.50 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వం భరాయించింది. కరోనా వ్యాక్సిన్ 220 కోట్ల డోసులు ఉచితంగా వేసిన ఖర్చు కేంద్ర ప్రభుత్వం భరాయించింది. జాతీయ రహదారులు 55 వేల కిలోమీటర్లు వేసి 1.46 లక్షల కిలోమీటర్ల మేరకు అభివృద్ధి చేయడం జరిగింది. 8 లక్షల కిలోమీటర్ల గ్రామీణ రహదారుల అభివృద్ధి జరిగింది. రైల్వే లైన్ 45 వేల కిలోమీటర్లు విద్యుదీకరణ జరిగింది. దేశంలో 1275 రైల్వే స్టేషన్లు అమృత్ భారత్ స్టేషన్లుగా దాదాపు 1 లక్ష కోట్ల వ్యయంతో అభివృద్ధి – ఏపీ లో 73 ఉన్నాయి, మన నెల్లూరు రైల్వే స్టేషన్ని అమృత్ భారత్ రైల్వే స్టేషన్ కార్యక్రమంలో భాగంగా 102 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నాము. రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ఒక్క ఏపీ లో 41 లక్షల రైతు కుటుంబాలకు అందుతుంది. రైతులకు యూరియా సబ్సిడీ ఒక్క ఏపీ కి సంవత్సరానికి 15 వేల కోట్లు మేరకు అందుతుంది. ఇక జల్ జీవన్ మిషన్, సమగ్ర శిక్ష అభియాన్, నేషనల్ హెల్త్ మిషన్, అమృత్, పీఎంఏవై, గ్రామీణ సడక్ యోజన, వంటి పథకాలు, మహిళలను లాక్ పతి దీదీలు, డ్రోన్ దీదీ లను చేసే ప్రణాళిక, ఇలా గత 11 సంవత్సరాలుగా 55 కోట్ల జన్ ధన్ ఖాతాలు ద్వారా 45 లక్షల కోట్ల రూపాయల నగదు బదిలీ లీకేజ్ లేకుండా జరిగింది. అని గణాంకాలతో సహా ఆయన వివరించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు మాట్లాడుతూ జీఎస్టీ ని తగ్గించడం వలన కలుగుతున్న ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని అధికారులకు, చార్టెడ్ అకౌంటెంట్లకు పిలుపునిచ్చారు. ఈ ప్రయోజనాలను ప్రజలకు అందించకుండా ఎవరైనా మోసాలకు పాల్పడితే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వ విత్తనాలకు అనుగుణంగా వ్యాపారస్తులు కూడా తమ వ్యవస్థలో మార్పులు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. జీఎస్టీ తగ్గించడం వలన కలుగుతున్న ప్రయోజనాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ఈ సమావేశంలో అతిథులు ఆవిష్కరించారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి





అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, వాటికి చేసిన ఖర్చు వివరాలను సమీక్షిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయడంతో పాటు సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అధికారులు అందించడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. వివిధ పథకాల కింద చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి, చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలు, అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎంపి ల్యాడ్స్ కింద మంజూరయ్యే పనులను నిర్ణీత గడువు లోపు పూర్తి చేసే అంశం పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కోటి గృహాలకు సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం పటిష్టంగా అమలు జరిగేలా విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపి విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు ఏఏ సమస్యలను, అంశాలను ప్రస్తావించారో, ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన అంశాలను, సమస్యలను సమగ్రంగా పరిశీలన చేసి వచ్చే సమావేశం నాటికి పరిష్కారం చూపేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయిలో అమలు జరుగుచున్న కార్యక్రమాలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళుతూ, అవసరమైతే వారిని కూడా భాగస్వాములను చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, వివిధ కారణాల వలన కొందరి పెన్షన్ తీసివేయడం జరిగిందని, వాటిపై సమగ్ర విచారణ చేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. నగరంలోని పోతురాజు కాలువ, నల్ల కాలువల్లో పుడిక తీత పనులు చేపట్టాల్సిన అవసరం వుందని కోరారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ పొజిషన్ సర్టిఫికెట్స్ రాకపోవడంతో చాలా మంది పేద వర్గాల ప్రజలు గృహ నిర్మాణ పథకాలను సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని, పొజిషన్ సర్టిఫికెట్స్ లేనివారికి పొజిషన్ సర్టిఫికెట్స్ మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజక వర్గంలో ప్రతిపాదించిన తాగునీటి పథకాలకు సంబంధించిన కొత్త పైప్ లైన్ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చెరువుల్లో, కేనాల్స్ లో జంగిల్ క్లియరెన్స్ తాత్కాలికంగా కాకుండా పూర్తీ స్థాయిలో క్లియరెన్స్ చేయాలని అధికారుల దృష్టి తీసుకువచ్చారు. సదరం సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కొరకు వ్యయప్రయాసలకు గురై ఒంగోలు జిల్లా కేంద్రానికి రావాల్సి వస్తున్నదని, డివిజన్ స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లయితే బాగుంటుందన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నుండి నంద్యాలకు వెళ్ళే దారిలో గిద్దలూరు నుండి సుమారు రెండు, మూడు కిలో మీటర్ల మేర రోడ్డు దెబ్బతిన్నదని, ఈ రోడ్డు మరమ్మతులపై అధికారులు దృష్టి సారించాలన్నారు. అర్హతలేని చాలా మందికి డిజేబుల్ సర్టిఫికెట్స్ జారీ చేయడం వలన వారు పెన్షన్ పొందుతున్నారని, ఈ విషయంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి డిజేబుల్ సర్టిఫికెట్స్ ను జారి చేసిన సంబంధిత వైద్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు వారికి పెన్షన్ నిలుపుదల చేయాలని కోరారు. అలాగే అర్హత కలిగిన వారికి పెన్షన్ మంజూరు చేయాలన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ తాగునీటి సరఫరా పనుల్లో భాగంగా పైపు లైన్లు వేయుటకు రోడ్లను త్రవ్వడం జరిగిందని, ప్రస్తుతం త్రాగునీటి సరఫరా జరగడం లేదని, తవ్విన రోడ్లకు మరమత్తు చేపట్టలేదని తెలిపారు. దూపాడు వద్ద తాగునీటి పైపు లైన్ పగిలి పోవడంతో తాగునీటి సరఫరాకు ఇబ్బంది జరుగుచున్నదని దీనిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎంపిపిలు, జడ్పీటీసీలు పలు సమస్యలను కమిటీ సమావేశంలో ప్రస్తావించడం జరిగింది. ఈ సమావేశంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈపురుపాలెం స్ట్రైట్ కట్ సమస్య పై నివేదికివ్వాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, అక్టోబర్ 3)

రొంపేరు కాల్వ ఈపురుపాలెం స్ట్రైట్ కట్ వద్ద ఏర్పడిన సమస్యపై కమిటీలోని సభ్యులైన అధికారులు పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. రొంపేరు కాల్వ ఈపురుపాలెం స్ట్రైట్ కట్ సమస్యపై మత్స్యకారులు, అధికారులతో చీరాల ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. కాలువ జల సంధి వద్ద ఏర్పడిన సమస్యను పారదర్శకంగా పరిష్కరించుకుందామని కలెక్టర్ చెప్పారు. ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఆర్డీవోలు, మత్స్య శాఖ అధికారులు, పర్యావరణ నియంత్రణ బోర్డు అధికారులు, పోలీస్ అధికారులు సమన్వయంతో వివాదాస్పద ప్రాంతాన్ని పరిశీలించాలని సూచించారు. అత్యవసరమైన వాటిపై తక్షణమే అధికారులు స్పందించాలన్నారు. మత్స్యకారులకు ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే పరిస్థితులుంటే అడ్డుగా ఉన్నవి తక్షణమే తొలగించాలన్నారు. ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. మీ సమస్యలు ఏమైనా ఉంటే ఎప్పుడైనా, కలెక్టరేట్ కు రావచ్చని, నేరుగా కలెక్టర్‌ను సంప్రదించవచ్చన్నారు. మత్స్యకారుల సమస్యలను సావధానంగా విన్నారు. 1972 సంవత్సరంలో కాల్వ నిర్మాణంపై సాటిలైట్ ఛాయా చిత్రాలను పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కమిటీలోని అధికారులు ఇచ్చే నివేదికలో 1980, 1990, 2000 సంవత్సరం నాటి సాటిలైట్ ఛాయాచిత్రాలను పొందుపరచాలన్నారు. కమిటీలోని అధికారులు ముందస్తుగా మత్స్యకార గ్రామ పెద్దలకు నోటీసులు జారీ చేయాలన్నారు. నిబంధనల ప్రకారం ఇచ్చిన నోటీసులు, సంబంధిత దస్త్రాలను పరిశీలించిన తదుపరి ప్రాథమిక విచారణ నివేదికను అందజేయాలన్నారు. ఎలా చేస్తే తాత్కాలిక పద్ధతిలో సమస్యను పరిష్కరించగలం, శాశ్వతంగా పరిష్కరించడానికి అవకాశాలపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలన్నారు. క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తదుపరి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. జల సంధి వివాదాస్పద పరిస్థితిపై మత్స్యకారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ వద్ద కాల్వ వంపుగా ఉంటేనే మత్స్యకారులకు మేలు జరుగుతుందని పెద్దబెరప గ్రామ సర్పంచ్ రమణ, కమిటీ సభ్యులైన కనకరాజు, బాబ్జి, నారాయణరావు, కాంతారావు, డేవిడ్ లు కలెక్టర్ కు వివరించారు. 1972 సంవత్సరం నుంచి 10 గ్రామాల మత్స్యకారులు ఆ కాల్వపై ఆధారపడి సముద్రంలో వేట సాగిస్తున్నామని చెప్పారు. కాల్వను అభివృద్ధి చేస్తామంటూ మామిడయ్య అనే వ్యక్తి మత్స్యకారులను మోసగించారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తదుపరి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి కాల్వను ఆక్రమించి నిర్మాణాలు చేశారని ఫిర్యాదు చేశారు. దీంతో 40 బోట్లు దెబ్బతిన్నాయని, కొందరు గాయ పడ్డారని, ఒక్కొక్క మత్స్యకారుడికి రూ.ఒక లక్షకు పైగా నష్టం వాటిల్లిందని కలెక్టర్ కు వివరించారు. సముద్రంలో వాయుగుండం, అల్పపీడనం, తుపాను వంటి విపత్తుల సంభవించినప్పుడు ఈ ప్రాంతంలోనే 2,000 బోట్లు భద్రపరచుకోవాల్సి ఉంటుందన్నారు. ఒక్కొక్క బోటుపై పది కుటుంబాలు ఆధారపడి ఉంటాయని అన్నారు. ఆక్రమణలు తొలగించి, పూర్వం ఉన్నట్లుగానే కాల్వను సరి చేయాలని అభ్యర్థించారు. ఆ గ్రామాల ప్రజలందరికీ న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ సమావేశంలో చీరాల, బాపట్ల ఆర్డీవోలు టి.చంద్రశేఖర్, పి.గ్లోరియా, మత్స్యశాఖ జేడీ శ్రీనివాస్ నాయక్, డీఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు వచ్చే పర్యాటకులు అద్భుతమైన అనుభూతి పొందాలి

## జిల్లా కలెక్టర్ వి వినోద్‌కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, అక్టోబర్ 3)

జిల్లాకు వచ్చే పర్యాటకులు అద్భుతమైన అనుభూతి పొందేలా చర్యలు తీసుకుంటా మని జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో క్యారవాన్ బస్సును పరిశీ లించారు. పర్యాటక అభివృద్ధి దిశగా క్యారవాన్ టూరిజం రాబోయే రోజుల్లో నూతన వరవడిని చూపుతుందని ఆయన అన్నారు. జిల్లాలో క్యారవాన్ టూరిజం అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంద న్నారు. క్యారవాన్ బస్ సౌకర్యాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ క్యారవాన్ వాహనాన్ని సూర్యలంక బీచ్ లో పర్యాటకుల సందర్శనకోసం శని, ఆదివారాలలో ఉంచుతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి నాగిరెడ్డి, టూరిజం శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతరిక్ష వారోత్సవాల పోస్టర్ లాంచ్

## ఇస్రో సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ

## 7, 8, 9 తేదీల్లో విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

సతీశ్ దావన్ స్పేస్ రిసెర్చ్ సెంటర్ షార్, ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ ఇస్రో, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 7,8,9 తేదీల్లో అంతరిక్ష వారోత్సవం (స్పేస్ వీక్) వేడుకలను నిర్వహించున్నారు. భూమిపైన జరిగే అతిపెద్ద అంతరిక్ష వేడుక వరల్డ్ స్పేస్ వీక్. 1957 అక్టోబర్ 4న ప్రపంచంలోని మొట్టమొదటి మానవ నిర్మిత ఉపగ్రహం స్పుత్నిక్ ప్రయోగం, 1967 అక్టోబర్ 10న బాహ్య అంతరిక్షం శాంతియుత ఉపయోగాల పై ఒప్పందంపై సంతకం చేయడం అంతరిక్ష చరిత్రలోనే మైలురాళ్లు. ఈ నేపథ్యంలో ప్రతి ఏటా అక్టోబర్ 4 నుంచి 10 వరకు స్పేస్ వీక్ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఒంగోలులో 7,8,9 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు క్విస్ ఇంజనీరింగ్ కళాశాల వేదిక కానున్నట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా స్పేస్ వీక్ వేడుకలకి సంబంధించి పోస్టర్ ని లాంచ్ చేశారు. మూడు రోజుల పాటు విద్యార్థులకు పోటీలు స్పేస్ వీక్ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు మూడు రోజుల పాటు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. 7వ తేదీన స్పేస్ వాక్ తో వేడుకలు ప్రారంభంమవుతాయి. 8వ తేదీన 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు అంతరిక్షం అంశంపై డ్రాయింగ్ పోటీలు, 9వ తేదీన 6 నుంచి 12వ తరగతి విద్యార్థులకు పోస్టర్ ప్రజంటేషన్ పోటీ నిర్వహించనున్నారు. దాంతో పాటుగా 8, 9 తేదీల్లో కళాశాల విద్యార్థులకు టెక్నికల్ ఎక్స్ పో నిర్వహించనున్నారు. వీటితో పాటుగా విద్యార్థులకు అంతరిక్షం, అక్కడి పరిస్థితులు, శాటిలైట్లు, ఇస్రో లాంచ్ వెహికల్స్ తదితర అంశాల గురించి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు వరల్డ్ స్పేస్ వీక్ - 2025 ఒంగోలు సబ్ కమిటీ వారు వెల్లడించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఈ స్పేస్ వీక్ వేడుకల్లో పాల్గొనాలని, అంతరిక్షం, శాటిలైట్లు వాటి పనితీరు తదితర అంశాల గురించి తెలుసుకోవాలని కోరారు. పోస్టర్ లాంచ్ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి హనుమంతరావు, ఇస్రో రిటైర్డ్ సైంటిస్ట్, క్విస్ కళాశాల డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.వి. సుబ్బారావు, వరల్ట్ స్పేస్ వీక్ - 2025 ఒంగోల్ సబ్ కమిటీ ఛైర్మన్ లీలా నాగ శ్రీనివాసరావు, మెంబర్ సెక్రటరీ ఆదిత్య, ఇస్రో అధికారులు రామాంజనేయులు, అప్పారావు, శివ నాగిరెడ్డి, క్విస్ కళాశాల సీఎస్ సీడీఈ డీన్ డాక్టర్ భార్గవ్, డీన్ లు, డైరెక్టర్లు, హెచ్ వోడీలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సాయిబాబా మహాసమాధి వేడుకలు

## పోటెత్తిన భక్తులు

## పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర







(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 3)

కనిగిరి షిరిడి సాయిబాబా దేవస్థానంలో గురువారం విజయదశమి సందర్భంగా సాయిబాబా107వ మహాసమాధి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. దశరా ఉత్సవాలకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. సాయిబాబా దేవస్థానం భక్తులుతో పోటెత్తింది. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ వారు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ను ఘనంగా సత్కరించారు. సాయిబాబా మహాసమాధి కార్యక్రమం సందర్భంగా సాయిబాబా ను పూలతో అందంగా అలంకరించారు. వేదపండితులు ఏర్పాటు చేసిన బాబా సమాధి అలంకరణను పూలతో అలంకరించారు. వేలాదిమంది భక్తులుకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. పిప్పళ్ల ప్రసాదు నిర్వహించిన సాయిగాన లహరి కార్యక్రమం భక్తులును ఆకట్టుకుంది. డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ యారవ రమాదేవి శ్రీ నివాసులు,ఆర్యవైశ్య సత్రాల సముదాయం జాతీయ ఛైర్మన్, జనసేన నాయకులు దేవకి వెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్ అద్దంకి రంగబాబు, డీఎస్పీ సాయి ఈశ్వర్, సీఐ ఖాజావలి, ఎస్ఐ శ్రీ రామ్, తహసీల్దార్ ఆకుల రవిశంకర్ నాయుడు లు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, గౌరవ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి, బోయళ్ళ తిరుపతి రెడ్డి, సంయుక్త కార్యదర్శి కొలిపర్తి మారుతి కుమార్, కోశాధికారి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సింగరాజు మాలకొండేశ్వరరావు, మండ్ల వెంకటేశ్వర్లు, శ్రీ రాం మురళి, తంగుటూరి గోవిందరావు, నార్లపాటి సాంబశివరావు, వీసీ రామశాస్త్రి, అంగులూరి చెంచులు, సహాయ కార్యదర్శిలు సానికొమ్ము తిరుపతిరెడ్డి, బేదంశెట్టి వీరయ్య నాయుడు, కమిటీ సభ్యులు ఒంటేరు పెద్దన్న, రాచర్ల నరేష్, బచ్చు వెంగళరావు, తమ్మినేని శీను, పాల్వాది జయరాం, అగస్త్య రాజు, హనుమంతరావు, మునగా ప్రసాద్, పాల్వాది జగదీష్, అద్దంకి సుబ్రహ్మణ్యం, గాదంశెట్టి ప్రసాద్, తాళ్లూరి చంగాలయ్య, పసుపులేటి అరుణోథర్, పల్లా మాలకొండ్రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహన

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 3)

మండల కేంద్రమైన ఉలవపాడులోని 3 రైతు సేవా కేంద్రం వద్ద కేంద్రం ప్రభుత్వం, రాష్ట్ర కూటమి ప్రభుత్వం వారు నూతనంగా మారిన జీఎస్టీ స్లాబ్ సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ గురించి శుక్రవారం ఉలవపాడు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.విజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ ట్రాక్టర్ మరియు పనిముట్లు జీఎస్టీ 18% నుండి 5%కు, ఎరువులు జీఎస్టీ 18% నుండి 5% కు, బయో పేస్టిసైడ్స్, సూక్ష్మ ఎరువులు 15% నుండి 5%కు, స్ప్రింక్లర్ 18% నుండి 5%కు, ఇతర వ్యవసాయ అనుబంధ పరికరాములు 12% నుండి 5%కు తగ్గించడం జరిగిదని తెలియజేసారు. మండలంలో రైతుల అవగాహనకు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు

## డీపీవోలో పెండింగ్ పనులు లేకుండా సిబ్బంది సమయపాలనతో, సమర్థవంతంగా విధులు నిర్వహించాలి






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)

జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్, డి.సి.ఆర్బీ, డి.టి.ఆర్బీ, పరిపాలన విభాగంలోని ఏబీపీ సెక్షన్లు, అడిషనల్ ఎస్పీల కార్యాలయాలు, డీపీవో స్టోర్, మెసేజ్ సిస్టమ్ రూమ్, సర్వీస్ బుక్ రూమ్, ఇన్‌వార్డ్, అవుట్‌వార్డ్, రికార్డ్ రూమ్లను పరిశీలించారు. ప్రతి విభాగంలో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారుల నుంచి సమాచారం తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు. ఆయా విభాగాల్లో పనిచేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ విధులను గురించి విచారించారు. వారు చేపడుతున్న పనితీరును సమీక్షించి, సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు తెలియచేసారు. ఫైల్స్ పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని, రికార్డులను క్రమబద్ధంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. పలు కమిషన్ల నుండి అందే ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి, నిర్ణీత కాలంలో సమాధానాలు పంపాలని ఎస్పీ గారు ఆదేశించారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని, విధులను సక్రమంగా నిర్వహించాలని, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ విధులను బాధ్యతతో నిర్వహించాలి, పనులను వాయిదా వేయడం లేదా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు. జిల్లా ఎస్పీ డిపిఓ ఏవో రామ్మోహన్ రావు, ఎస్బి ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్ దేవ ప్రభాకర్, ఆర్ఐ సీతారామరెడ్డి, తదితరులు ఉన్నారు.

## శ్రీగిరిలో ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

ముగిసిన శ్రీగిరి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు గురువారం రాత్రితో ఘనంగా ముగిసాయి. గురువారం సాయంత్రం శ్రీవారికి తిరువీధి ఉత్సవాన్ని శోభాయమానంగా నిర్వహించారు. అనంతరం శ్రీనివాస మహిళా కోలాట బృందం తమ కోలాట ప్రదర్శనతో భక్తులను అలరించారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు ఆలూరు వెంకటేశ్వర రావు ఆలూరు లక్ష్మీ కుమారి ఆలూరు జై శంకర్, ఫణి కుమార్, కుమార ఆత్రేయ, వంశీ కృష్ణ తదితరులు కోలాట భజన బృందాన్ని ఘనంగా సత్కరించారు. 5 అడుగుల ఎత్తైన అగరొత్తిని భక్తులు సమర్పించారు. పలువురు భక్తులు దానిని ఆసక్తితో పరిశీలించారు.

## సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీ



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 3)**

వ్యవసాయ, అనుబంధ రంగాల రైతులకు మేలు చేస్తూ కూటమి ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ రేట్ల పై అవగాహనకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండల కేంద్రంలో శుక్రవారం ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వనమా రవికుమార్, విస్తరణ అధికారి గోపికృష్ణ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రికలను రైతులకు అందజేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముప్పాళ్ళపాడు పిఎసిఎస్ చైర్మన్ కుందూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ ట్రాక్టర్ మరియు వాటి పరికరాలు, సస్యరక్షణ పరికరాలు, అంతర సేద్యపు పరికరాలు, సస్యరక్షణ పరికరాలు, వరి కోత మిషన్ మరియు కిసాన్ డ్రోన్ వంటి పరికరాలపై జిఎస్టి రేట్లను 12% నుండి 5% కి తగ్గించడం రైతులకు మరియు వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగకరం అన్నారు. ఈ అవగాహన ర్యాలీలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఎటువంటి వ్యవసాయ పరికరాలపై ఎంత రాయితీ మరియు రైతులకు ఎంత ఆదా అనే విషయాలను క్లుప్తంగా వివరించి కూటమి ప్రభుత్వం తీసుకున్న ఇటువంటి గొప్ప నిర్ణయానికి రైతులు అందరి తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ట్రాక్టర్ ర్యాలీలో రైతులు అందరూ ఎంతో ఉత్సాహంతో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ నినాదాలు చేశారు. ఈ జీఎస్టీ అవగాహన ర్యాలీలో స్థానిక ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ గాయం కృష్ణారెడ్డి, మండల నాయకులు రెడ్డెం తిరుపతిరెడ్డి, దేవిరెడ్డి రాజారామిరెడ్డి, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, కూడలి దశరథ, పెంచికల రామకృష్ణ, తాతిపూడి బుజ్జి, ముక్కు కృష్ణారెడ్డి, కోళ్ళమూడి శివశంకర్‌రెడ్డి, కందుల వెంకటసుబ్బయ్య, ఇతర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీ హరిహర క్షేత్రంలో దసరా పార్వేట ఉత్సవం

11 రోజులు వివిధరూపాలతో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు
శ్రీ రాజరాజేశ్వరి దేవి, శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి గా భక్తులకు అభయ ప్రధానం
శమి వృక్ష పూజ, ఆయుధ పూజ, కుంకుమ పూజలు చేసిన
శిద్దా రాఘవరావు, పాండురంగారావు, మన్యం ఫణికుమార్ దంపతులు
ధనుర్బాణం ఎక్కుపెట్టిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు











**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, అక్టోబర్ 3)**

దసరా శ్రీ దేవి నవరాత్రులు సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో సంబరాలు అంబరాన్నంటాయి. మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా పాండురంగారావు దంపతులు ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు కన్నులపండువగా సాగాయి. గురువారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు, శ్రీ వాసవి అమ్మవారుగా దర్శనం ఇచ్చారు. క్షేత్రంలో వేంచేసిఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అర్చక స్వాములు విశేష పూజలు, అలంకరణలు, పంచామృత. సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. దసరా నవరాత్రులు సందర్భంగా విజయదశమి పునస్కరించుకొని శిద్దా రాఘవరావు దంపతులు క్షేత్రంలో వేంచేసి ఉన్న దేవతా మూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. శిద్దా రాఘవరావు దంపతులు అమ్మవారికి, స్వామి వార్లకు సారె సమర్పించారు. క్షేత్రంలో ఉన్న ఉత్సవ మూర్తులు, శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు, శిద్దా కుటుంబ సభ్యులు విశేష పూజలు, గణపతి పూజ, క్షేత్ర ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహించారు. అనంతరం శమి వృక్ష పూజలు నిర్వహించారు. శమీ శమయతే పాపం శమీ శత్రు వినాశనీ అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శనం అనే శ్లోకాన్ని చదువుతూ శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురగారావు దంపతులు, శిద్దా కుటుంబ సభ్యులు, ఆలయ ధర్మ కర్తలు, జమ్మిచెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఇలా చేయటం వల్ల అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని, శని దోషాలు పోతాయని భక్తుల నమ్మకం అని, విజయదశమి సందర్భంగా శమి వృక్ష చేస్తే అపరాజితాదేవి అనుగ్రహం కలుగుతుందని వేద పండితులు భక్తులకు తెలిపారు. విజయదశమి సందర్భంగా గురువారం సాయంత్రం శ్రీ హరిహర క్షేత్రంలో దసరా ఉత్సవాలు, పార్వేట వేడుకలు నిర్వహించారు. మహిళా భక్తుల భక్తీ పాటలు, సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణంతో శ్రీ హరిహర క్షేత్రం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శిద్దా లక్ష్మీ పద్మావతి విజయదశమి సందర్భంగా సువాసినులకు పసుపు, కుంకుమ, పూలు, రవికెలు, చీరలు అందజేశారు. వివిధ ప్రాంతాల నుండి శ్రీ హరిహర క్షేత్రం విచ్చేసిన రాజమండ్రి కి చెందిన వేద పండితులు ప్రవీణ్ శర్మ, కనిగిరికి చెందిన రామకృష్ణ శర్మ ఋత్వికులు చతుర్వేద పారాయణం వేద మంత్రాల ఘోషతో శ్రీ హరిహర క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం ఋత్వికులు శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా పాండురంగారావు దంపతులకు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబు, శిద్దా వెంకట ప్రసాద్, శిద్దా కాశీ దంపతులు వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, హరి కుమారాచార్యులు, హరిక్రిష్ణ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వేంకటసుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు వాహన సౌకర్యం, అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా వారి కుటుంబ సభ్యులు, చీమకుర్తి ఆర్యవైశ్య మహిళలు కొణిజేటి సువర్ణ, చాట్ల సువర్చల, కూరపాటి ధనలక్ష్మి, చలువాది మాధవి, ఏ అరుణ, గాధంశెట్టి లక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

# సీఐ లింగప్పకు ఘన సన్మానం

దసరా ఉత్సవాలలో సీఐ లింగప్ప పటిష్ట
పోలీస్ బందోబస్తు ఏర్పాటు అభినందనీయం
ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 3)**

దసరా శరన్నవరాత్ర మహోత్సవంలో బద్వేల్ పట్టణంలో గత 12 రోజులు పాటు దసరా ఉత్సవాలు ఎక్కడ కూడా ఎటువంటి అవాంఛ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ లింగప్ప తమ పోలీస్ సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం పట్ల ఉత్సవాలు అంగరంగ వైభవ నిర్వహించడం జరిగిందని ఆర్యవైశ్యవర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు కనుమరర్లపూటి ప్రసాద్, సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు, ట్రెజరర్ భూపాలం నాగరాజారావు అన్నారు. దసరా ఉత్సవాలలో అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి ఎక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అమ్మవారి శాల కు మూడు నాలుగు సార్లు సిఐ లింగప్ప వస్తూ తమ పోలీస్ సిబ్బంది ద్వారా ఎక్కడ ఎటువంటి అవాంఛ సంఘటనలకు చోటు చేసుకోకుండా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడానికి ఎంతగానో కృషి చేశారన్నారు. సీఐ లింగప్పకు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా పూలమాలతో సత్కరించి వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. బద్వేల్ పట్టణంలో విజయదశమి పురస్కరించుకొని వాసవి మాత అమ్మవారు పురవీధులలో దర్శనమిచ్చారు. అలాగే శమీ దర్శనంలో కానీ ఎక్కడ ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రతిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం వలన పలువురు ఆర్యవైశ్యులు భక్తిశ్రద్ధలతో వాసవి మాత అమ్మవారిని దర్శించుకుని తమ భక్తిని చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జడ్జిని సన్మానించిన బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, అక్టోబర్ 3)**

మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక శ్రీ రుక్మిణి సత్యభామ



సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో విజయదశమిని పురస్కరించుకుని జరుగుతున్న వేడుకలకుదేవునిదర్శించుకొనుటకు వచ్చిన మార్కాపురం సీనియర్ సివిల్ కోర్టు జడ్జి బి దేవేందర్ రెడ్డి దంపతులు వనపర్తి నాగేంద్ర రావడం జరిగింది. దీంతో తర్లుపాడు గ్రామంలోని ఎస్సీ పాలానికి చెందిన వనపర్తి నాగేంద్ర లాయర్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల మార్కాపురం కోర్టులో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అసోసియేషన్ ప్రధానకార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. జడ్జి రాకను గమనించిన వి నాగేంద్ర మర్యాదపూర్వకంగా జడ్జిని ఆయన సతీమణిని పుష్పగుచ్ఛాలతో శాలువాలతో ఆలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాలనీ వాసులు, స్నేహితులు పాల్గొన్నారు.

# కోలగట్ల వారి ఆధ్వర్యంలో ఘనంగా పార్వేట మహోత్సవం

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, అక్టోబర్ 3)**

విజయదశమి పండుగ వేడుకల్లో భాగంగా మండల కేంద్రమైన తర్లుపాడులో శాశ్వత ఉభయ దాతలైన కోలగట్ల వారి ఆధ్వర్యంలో పార్వే ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపా ల స్వామి ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డిఆలయధర్మకర్త జ వ్వాజివిజయభాస్కరరావుపర్యవేక్షణలోఆలయంనుండిగ్రాశివారులలో ఉన్న శివాలయ ప్రాంగణంలోని జమ్మి చెట్టు వరకు పురవీధులలో దేవతా మూర్తులను అంగరంగ వైభవంగా ఊరేగింపుగా భక్తులుకోలాటాలు నిర్వహించుకుంటూచేరుకోవడం జరిగింది. ముందుగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జిబిదేవేంద్రరెడ్డి దంపతులు, మార్కాపురంశ్రావణిహాస్పిటల్ అధినేత చెప్పలి కనకదుర్గ లు హాజరై దేవుని దర్శించుకున్నా రు. దీంతో ఆలయ ధర్మకర్త, ఉభయ దాతలువారికి పూజారులైన కారంపూడి రమణాచార్యులు, కారంపూడి సాయి మోహన్ లతో శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించి,వారిని శాలువాలతోఘనంగా సన్మానించారు. అనంతరం జమ్మి చెట్టుచుట్టూ తిరిగి పూజలు చేయించుకునితీర్థ ప్రసాదాలుస్వీకరించారు. ఈకార్యక్రమంలో శాశ్వత ఉభయదాతలైన కీర్తిశేషులు కోలగట్ల కాశిరెడ్డి వారి ధర్మపత్నికోలగట్లయోగమ్మ,మరియు ఆమె కుమారులు కోల గ ట్ల భాస్కరరెడ్డివారి ధర్మపత్ని నారాయణమ్మ,,కీర్తి శేషులుకోలగట్ల శివరామకృష్ణారెడ్డి వారి ధర్మపత్ని రమాదేవి,కోలగట్ల వెంకట నారాయణ రెడ్డి వారి ధర్మపత్ని నాగలక్ష్మి, కోలగట్ల పిచ్చిరెడ్డి వారి ధర్మపత్ని ఇందిరమ్మ, కోలగట్ల రామ్మోహన్ రెడ్డి వారి ధర్మపత్ని సుబ్బరత్తమ్మ లు ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాడేలా కృష్ణ ప్రసాద్, పోలేపల్లి జనార్దన్ రావు, కస్సెట్టి వెంకట జగన్నాబు, రిటైర్డ్ ఎంఈఓ నడికట్టు కృష్ణారెడ్డి, కోలగట్లనారాయణరెడ్డి, గాయం లక్ష్మిరెడ్డి,దోగిపర్తిమల్లికార్జునరావు, గాదంశెట్టి శేషగిరిరావు, కాలంగి శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, పార్లపల్లి ప్రసాద్ రావు, జవ్వాజి జనార్దన్ రావు, చిన్నమన గుండ సుబ్రహ్మణ్యం, కె వీరారెడ్డి, బి రామకృష్ణారెడ్డి , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజానికి మార్గ దర్శకులుగా ఉపాధ్యాయులు ఉండాలి

## జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్






(షణ్ముఖ వెలుగు, బాపట్ల, అక్టోబర్ 3)
సమాజానికి మార్గ దర్శకులుగా ఉపాధ్యాయులు ఉండాలని జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక బాపట్ల ఫార్మసీ కాలేజీలో డీఎస్సీ 2025లో ఎంపికైన ఉపాధ్యాయులకు 8 రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రెండు తరాల పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయలుగా ప్రయాణం ప్రారంభించి న మీరు ముందు శిక్షణ తీసుకొని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని ఆయన చెప్పారు. సమాజంలో మార్పును ఉపాధ్యాయులు మాత్రం తీసుకుని రాగలరని ఉపాధ్యాయులు బ్రహ్మ వంటి వారిని ఆయన సందర్భంగా చెప్పారు. తాను చిన్నప్పుడు చదువుకున్న ఉపాధ్యాయులను ఇప్పటికే నేను మర్చిపోలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పిల్లలు గురువు స్థానాన్ని ఎన్నటికీ మర్చిపోలేరని ఆయన చెప్పారు. నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు మిమ్ములను తీర్చిదిద్దుకుని పవిత్రంగా ఉద్యోగం చేయాలని అనిఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. బాపట్ల జిల్లాకు డీఎస్సీ ద్వారా 485 మంది ఉపాధ్యా యులు ఎంపీక కాబడ్డారని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డీఎస్సీ 2025 ద్వారా ఉపాధ్యాయులను నియమించడానికి శ్రద్ధ తీసుకున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి అనేక చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం సర్వ శిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అమ్మవారి ఊరేగింపు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)
దసరా నవరాత్రుల్లో భాగంగా ఒంగోలు నగరంలోని ఇందిరమ్మ కాలనీలో 9 రోజులు కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. శుక్రవారం మేళతాళాలతో, డీజే పాటలతో, డప్పులతో అమ్మవారి పాటలకు డ్యాన్సులు వేస్తూ కొత్తపట్నం సముద్రంలో నిమజ్జనం చేసేందుకు తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో ట్రాంజెండర్స్, కాలనీలోని ప్రజలు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు

## ఎస్ఐ వి వేమన

(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 3)
మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ వి వేమన హెచ్చరించారు. పొదిలి పట్టణంలోని పెద్ద బస్టాండ్ సెంటర్లో శుక్రవారం సాయంత్రం మోటారు సైకిళ్ళను ఆపి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేకపోతే చర్యలు తప్పవన్నారు. అంతేగాక నియమ, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన, హెల్మెట్ లేకపోయినా, సరైన పత్రాలు లేకపోయినా ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అనంతరం పొదిలి పెద్ద బస్టాండ్ సెంటర్లో వాహనదారులకు ఎస్ఐ వి వేమన కౌన్సిలింగ్ ఇచ్చారు.



# ఆత్మకూరు 2లో 8వ రాష్ట్రీయ పోషణ మహోత్సవ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 3)
మండలంలోని కరేడు సెక్టార్ పరిధిలో గల ఆత్మకూరు పంచాయితీ ఆత్మకూరు2లో శుక్రవారం సిడిపిఓ మాధవిలత ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఎం నాగలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మెన్ స్ట్రీమింగ్ తీమ్ సిబిఇ ఇన్వాలింగ్ మేల్ మెంబర్స్ ఆఫ్ ది ఫామ్ఆక్టివిటీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తండ్రులు, ఏ ఎన్ఎం, ఎంఎస్కె, ఏడబ్ల్యూడబ్ల్యూఎస్ పాల్గొన్నారు.

# రీ సర్వే ద్వారా భూ వివాదాల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, అక్టోబర్ 3)
మండలంలోని మణికేశ్వరం గ్రామంలో శుక్రవారం భూ రీసర్వే ప్రారంభించారు. శాటిలైట్ ఆధారిత టెక్నలాజీ ద్వారా భూముల స్పష్టత కోసం చేపట్టిన ఈ రీసర్వే వల్ల భూ వివాదాలు, ఆక్రమణలు, మోసాలు నివారించవచ్చునని ముఖ్యంగా పాత రికార్డులను సరి చేసి, కొత్త డిజిటల్ డేటాతో రైతులకు పాస్ పుస్తకాలు మంజూరు చేస్తారని. భవిష్యత్తులో భూసంబంధిత సమస్యలు లేకుండా ఉండేలా ఇది శాస్త్రీయంగా చేపట్టిన చర్య అని అన్నారు. అధికారులు ఆయా సర్వే నంబర్లలో రీ సర్వే చేయబోయే భూ యజమానులకు 3రోజులు ముందుగానే తెలియజేస్తారని ఆసమయంలో అధికారులతో సహకరించి భూముల ఖచ్చితమైన కొలతలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా స్థానిక తెదేపా నేతలు షేక్ బడావలి, విఆర్ఓ ధారవి, సర్వేయర్ల బృందం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తర్లుపాడులో ఘనంగా గాంధీ జయంతి



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, అక్టోబర్ 3)
మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని గాంధీ విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మరియుమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీచిత్రపటానికి గాంధీ జయంతిని పురస్కరించుకుని ఎంపీడీవో ఆధ్వర్యంలో నివాళులర్పించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటిష్వారు పరిపాలిస్తున్న సమయంలో భారతదేశానికిస్వాతంత్ర్యం కావాలని కోరుతూ శాంతియుతంగా అహింసలతో బ్రిటిష్ వారిని ఎదిరించి స్వాతంత్రం సాధించిన వారిలో గొప్ప నాయకుడిగా చరిత్రలో మిగిలిపోయారు.దేశభవిష్యత్తు కొరకు ప్రతిఒక్కరు ఆయన అడుగ ుజాడల్లో నడిచి దేశ ఔన్నత్యానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వరరెడ్డి, టైపిస్టు రమణారెడ్డి, కార్యాలయ సిబ్బంది, ఆర్యవైశ్యసంఘంసభ్యులు, కశెట్టివెంకటబాబు, జవ్వాజి విజయభాస్కరరావు, నెహ్రూ యూత్ మండల అధ్యక్షుడు బి పుల్లయ్య, పార్లపల్లి ప్రసాద్, గోసువెంకటేశ్వర్లు, చినమనగుండ సుబ్రహ్మణ్యం, జవాజివెంకటేశ్వర్లు, కోలగట్లనారాయణరెడ్డి, గాయం లక్ష్మిరెడ్డి, ఎం రామయ్య, జి వెంకటేశ్వర్లు, సిహెచ్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ పై కేంద్ర నిర్ణయంతో హర్షాతిరేకాలు

## 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)
జీఎస్టీ రేట్లు తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నట్లు 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ చెప్పారు. నూతన జిఎస్టి స్లాబులను అమలు చేస్తున్న తీరును పరిశీలించేందుకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుతో కలిసి నగరంలోని డి మార్ట్, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న కీర్తి మెడికల్ షాపును, అనంతరం బాపూజీ కాంప్లెక్స్ వద్ద ఆప్కో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేనేత వస్త్రాల విక్రయశాలను, త్రోవగుంటలోని మహీంద్ర ట్రాక్టర్ల షాపును ఆయన సందర్శించి జీఎస్టీ తగ్గించడం వలన కలుగుతున్న ప్రయోజనాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తగ్గింపు ధరలను అమలు చేస్తున్నట్లుగా ఆయా షాపులలో పెట్టిన ఫ్లెక్సీలను, చార్టులను వారు పరిశీలించారు. వారి వెంట వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ సత్య ప్రకాష్, ఇతర అధికారులు ఉన్నారు.

మాకు కాల్స్ పెరిగాయి : నరసింహారావు, టెరిటరీ మేనేజర్
వివిధ మోడల్స్ ట్రాక్టర్ల వివరాల కోసం గతంలో రోజుకు 20 – 30 ఫోన్ కాల్స్ వచ్చేవి. జీఎస్టీ తగ్గిన తర్వాత 60 వరకు ఫోన్ కాల్స్ వస్తున్నాయి. కేవలం ట్రాక్టర్ల పైనే కాకుండా వివిధ పరికరాల పైనా జిఎస్టి తగ్గడంతో ఆ ప్రయోజనాలను రైతులకు అందిస్తున్నాము. తమకు కలుగుతున్న ఆర్థిక ప్రయోజనంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్లు కొనుగోలు చేసిన ఇద్దరికీ దినకర్ వాటిని అందించి అభినందించారు.

రూ. 50వేల ప్రయోజనం :
సుబ్బారెడ్డి, గాదెపాలెం, కొత్తపట్నం మండలం
మహేంద్ర 275 మోడల్ ట్రాక్టర్ తీసుకున్నాను. గతంలో ఈ మోడల్ ధర ఆరు లక్షల ఉండేది. ఇప్పుడు 5 లక్షల 60 వేలకు తగ్గింది. నాకు మిగిలిన ఈ డబ్బులను ఇతర పనిముట్లు కొనుగోలు చేసేలా అవకాశం వచ్చింది. ఈ విధమైన ఆర్థిక ప్రయోజనం కల్పించిన ప్రధానమంత్రి మోడీకి ధన్యవాదాలు.

రూ. 50 వేలకు పైగా ప్రయోజనం
సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, వాలిచర్ల, హనుమంతునిపాడు మండలం
మహీంద్రా 475 యువ టెక్ మోడల్ తీసుకున్నాను. గతంలో ఈ మోడల్ ధర 7 లక్షల 80 వేల వరకు ఉంది. జీఎస్టీ తగ్గటం వలన ఈ ధర కూడా 50వేలకు పైగా తగ్గింది. ఈ విధంగా తగ్గిన డబ్బులను రోటవేటర్ కొనుగోలు చేసేందుకు ఉపయోగించుకున్నాను. ఈ విధంగా జిఎస్టి తగ్గించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు.







# పేదలకు సీఎంఆర్ఎఫ్ సాయంలో కూటమి ప్రభుత్వం కొత్త రికార్డులు

**జీఎస్టీ 2.0తో సామాన్య, మధ్యతరగతి వర్గాలకు ఎంతో ఊరట**
**అబద్ధపు ఆరోపణలు చేయకుంటే నిద్రపట్టని పరిస్థితుల్లో బొల్లా**
**లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, అక్టోబర్ 3)**

రాష్ట్రంలో పేదలకు సీఎంఆర్ఎఫ్ సాయం అందించడంలో కూటమి ప్రభుత్వం కొత్త రికార్డులు సృష్టిస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వైకాపా అయిదేళ్లలో చేసిన సాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాదిన్నరలోనే అధిగమించడమే అందుకు నిదర్శనంగా పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రధానమంత్రి హామీ మేరకు కూటమి ప్రభుత్వం తీసుకుని వచ్చిన జీఎస్టీ 2.0లోసామాన్య, మధ్యతరగతి వర్గాలకు ఎన్నో విధాలుగా ఊరట, ప్రయోజనం లభిస్తోందన్నారు. వినుకొండ నియోజకవర్గంలో అనారోగ్యం బారినపడి వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న బాధితులకు తన సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు శుక్రవారం ఆయన కొత్తపేటలోని తన కార్యాలయంలో పంపిణీ చేశారు. 49మంది లబ్ధిదారులకు రూ.31.89 లక్షల విలువైన చెక్కులు అందించారురు.

అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఇప్పటి వరకు నియోజకవర్గంలో 1036 మందికి 7 కోట్ల 18 లక్షల 496 రూపాయల లబ్ధి చేకూరిందని చెప్పారు. గతం కంటే చాలా వేగంగా, సరళంగా సీఎంఆర్ సాయం అందిస్తున్నామనడానికి ఇదే ఉదారణ అన్నారు. అత్యవసర కేసుల్లో ముందే లెటర్ ఆఫ్ క్రెడిట్ జారీ చేస్తున్నట్లు చెప్పారు. అదనంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెస్తున్న రూ.25 లక్షల ఆరోగ్య బీమాతో కిడ్నీ, లివర్, గుండె సహా ఏ అనారోగ్య సమస్య ఉన్నా కార్పొరేట్ వైద్యం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆస్పత్రులకు మంచి రోజులు

కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ ఏడాదిన్నరలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన వైద్యులు, సిబ్బందినీ అందుబాటులో ఉంచామన్నారు చీఫ్‌విప్ జీవీ. గతంలో వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి రోజుకు 20 మంది మాత్రమే వచ్చేవారని, ఇప్పుడు రోజుకు 350-400 మంది వరకు వస్తున్నారని, ఉత్తమ వైద్య సేవలు అందించి నాణ్యమైన మందులను



ఇస్తున్నారన్నారు. అర్హత కలిగిన వైద్యులు మంచి వైద్యం అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

### బొల్లా వచ్చినా మంచి వైద్యం చేసి పంపిస్తాం

కూటమి ప్రభుత్వం, తనపై, ప్రభుత్వ ఆస్పత్రులపై ఇష్టానుసారం మాట్లాడుతున్న మాజీ ఎమ్మె ల్యే బొల్లా వచ్చినా మంచి వైద్యం చేసి పంపిస్తామన్నారు చీఫ్‌విప్ జీవీ. బొల్లాకు గుండె, మధుమేహం, బీపీ వంటి చాలా సమస్యలు ఉన్నాయని, ఎప్పుడు వచ్చినా ప్రభుత్వ ఆస్పత్రిలో మంచి వైద్యం అందిస్తామని చురకలు వేశారు. ప్రభుత్వ ఆస్పత్రులపై విష ప్రచారం చేయడం తగదని, బొల్లా బ్రహ్మనాయుడు రోజూ ఎన్డీఏ ప్రభుత్వంతో పాటు తనపై అసత్య ప్రచారాలు, విమర్శలు చేస్తున్నారని, అవి చేయకపోతే ఆయనకు నిద్రపట్టదని ఎద్దేవా చేశారు.

### జీఎస్టీ 2.0తో ప్రజలకు ఎంతో ప్రయోజనం

ఇదే సమయంలో జీఎస్టీ 2.0తో సామాన్య, మధ్యతరగతికి ఎంతో ప్రయోజనం చేకూరుతోందని అన్నారు చీఫ్‌విప్ జీవీ. నిత్యావసర సరకుల ధరలు తగ్గుతున్నాయని, రోజూ వాడుకునే టూత్ పేస్టులు, బ్రష్‌లు, సబ్బులపై 13%పన్ను తగ్గించారన్నారు. ఔషధాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 5%కి తగ్గించడం ఒక ఎత్తయితే క్యాన్సర్ సహా అరుదైన వ్యాధులకు సంబంధించిన 33 రకాల ప్రాణరక్షక మందులపై పన్నును పూర్తిగా తొలగించడం చరిత్రాత్మకమని చెప్పారు. దుస్తులపై 12 శాతం పన్ను విధించేవారని, ఇప్పుడు దానిపై కూడా 7% తగ్గించారని తెలిపారు. ట్రాక్టర్లపై సగటున రూ.40 వేలు, చిన్న కార్ల కొనుగోలుపై రూ.70 వేలు, ద్విచక్రవాహనాలపై రూ.8 వేల వరకు తగ్గించారన్నారు. ఏసీలపైనా పన్ను తగ్గించడంతో మధ్యతరగతీ వాటిని కొనుగోలు చేసే శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ సంస్కరణలను రాష్ట్రంలో సీఎం చంద్రబాబు సమర్థంగా అమలు చేస్తున్నారన్నారు.

## విజయదశమి సందర్భంగా శ్రీవారికి విశేష పూజలు

**శమీ దర్శనం చేసుకున్న భక్తులు**





**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 3)**

విజయదశమి పురస్కరించుకొని గురువారం నెల్లూరు రోడ్డులో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ట్రస్ట్‌బోర్డ్ చైర్మన్ భాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఈవో పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ పూజారి రమేష్ స్వామి వారికి తెల్లవారుజాము నుండే వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని శమీ దర్శనం చేయించేందుకు ప్రత్యేక పల్లకిలో స్వామివారిని తీసుకువెళ్లి శమీ దర్శనం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పట్టణ పరిసర ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులందరూ తరలివచ్చి జమ్మి చెట్టు ప్రదక్షిణలు చేసుకొని శమీ దర్శనాన్ని చేసుకున్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు విచ్చేసిన పలువురికి స్వామివారి తీర్థప్రసాదాలతో పాటు పలువురికి ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ శ్రీధర్, జయరాంరెడ్డి, నారాయణరెడ్డి, ఆలయ సిబ్బంది సాంబయ్య, రాజు తో పాటు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా విజయదశమి వేడుకలు స్వామివారి మెరమణి వెంబడి

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**
**పురవీధులలో భక్తులకు దర్శనమిచ్చిన వాసవి మాత అమ్మవారు**





**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 3)**

బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో దసరా ఉత్సవాలు 11 రోజులు పాటు అంగరంగ వైభవంగా వివిధ రకాల ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకారాలతో భక్తులను ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. ఈ దసరా ఉత్సవాలను ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు కనుమర్లపూటి ప్రసాద్, ట్రెజరర్ భూపాలం నాగరాజారావు, ఉపాధ్యక్షులు చాటకొండు సత్యనారాయణ ప్రసాద్, యాదాళ్ల కృష్ణమూర్తి, దర్శి సుబ్బరాజా, జూటూరు నాగరాజా, చలపాటి రవికుమార్, చిన్ని నరసింహ ప్రసాద్, దిండుకుర్తి సుబ్బరాయుడు, బెస్తమల్ల సునీల్ కుమార్, సగల రాధాకృష్ణమూర్తి, జాయింట్ ట్రెజరీలు తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య, కొప్పరపు శ్రీనివాసులు, కొలపర్తి వెంకట సుబ్బారావు, గుబ్బ వెంకటేశ్వర్లు, యువజన సంఘం అధ్యక్షులు భూపాలం రాఘవేంద్రరావు, సెక్రటరీ పైడిమర్రి సురేష్ బాబు, ట్రెజరర్ హరీష్ కుమార్‌తో పాటు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విజయదశమి పురస్కరించుకొని రాత్రి శ్రీ విజయలక్ష్మి దేవి అలంకారంలో పురవీధులలో గ్రామోత్సవంలో పలువురు భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారికి అడుగడుగునా పలువురు భక్తులు మంచినీరు వారు పోసి కాయ కర్పూరం సమర్పించుకొని జై వాసవి జై వాసవి అంటూ నినాదాలతో వాసవి మాత అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. వాసవి మాత అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు అమ్మవారి గాజులు, పసుపు, కుంకుమ మరియు అమ్మవారి ప్రసాదాలను భక్తులందరికీ అందజేశారు. అమ్మవారి గ్రామోత్సవం వెంబడి పలువురు భక్తులను ఆకట్టుకునే విధంగా అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే హైస్కూల్ వద్ద వివిధ రకాల కలర్స్ కొత్త రకాలతో కాల్చిన బాణాసంచా పలువురిని ఆకట్టుకునే విధంగా నిలిచింది. శుక్రవారం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి నిజ స్వరూప అలంకారంలో వసంతోత్సవంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పగలు ఉభయ దాతలుగా జూటూరు నాగరాజ పొట్టి శ్రీరాములు సర్కిల్ ప్రెసిడెంట్ ఆర్యవైశ్య వర్తక సంఘం వైస్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం డోలారోహణం కార్యక్రమాన్ని నిర్వహించి పట్టణంలోని పలువురికి ప్రత్యేక అన్నప్రసాదం కార్యక్రమంతో దసరా ఉత్సవాలను ముగింపు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారస్తులు, వాసవి, వనిత క్లబ్, అవోప, అవప మహిళా విభాగాలతో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అపార్ట్‌మెంట్ నిర్మాణానికి భూమి పూజ ప్రాజెక్టు బ్రోచర్ ఆవిష్కరణ





**(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్, అక్టోబర్ 3)**

మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ 4ఏ దగ్గర విశాలమైన ప్రదేశంలో అన్ని హంగు లతో రెండు ఎకరాల 67 సెంట్ల విస్తీర్ణంలో 350 అపార్ట్మెంట్లు అధునాతనంగా గేటెడ్ కమ్యూనిటీలో అందరికీ అందుబాటులో లభించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు ఉడుముల గౌతమ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం హరిహర ప్రాజెక్టు లుక్స్ అధినేతలు పొదిలికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ప్రముఖ బిల్డర్ ఉడుముల పిచ్చిరెడ్డి ఏకైక కుమారుడు ఉడుముల గౌతమ్ రెడ్డితో పాటు దామోదర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, రాఘవరెడ్డి తదితరులు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఎంతో అటహాసంగా అపార్ట్మెంట్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం బ్రోచర్ విడుదల చేశారు. ఈ బృహత్తర కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ దారా సింగ్ నాయక్, రీజనల్ మేనేజర్ డీకే బనర్వాల్, ఏపీ ఆర్ గ్రూప్స్ అధినేతలు ఆవుల కృష్ణారెడ్డి, ఆవుల సంజీవరెడ్డి, రైజీనియా బిల్డర్స్ అల్లు రమణారెడ్డి, సన్ రైజర్స్ డెవలపర్స్ ఉడుముల పిచ్చిరెడ్డి, ఉండేల ఆవులరెడ్డి, తాతిరెడ్డి చలమారెడ్డి, అన్నపురెడ్డి ముసలారెడ్డి, ప్రముఖ బిల్డర్స్ వాకా సంజీవరెడ్డి, సురేష్‌రెడ్డి, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి, సాంబిరెడ్డి, మురళీధర్ రెడ్డి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివిధ బ్రాంచ్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# జీఎస్టీ తగ్గింపుతో రైతులకు మేలు

## ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి










**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)**

వ్యవసాయం, అనుబంధాల రంగాల రైతులు ఉపయోగించే యంత్రాలపై జీఎస్టీ12 శాతం నుండి5 శాతం తగ్గింపు జరగడం వలన వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతుందని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ, దాని అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఒంగోలు డిఆర్.ఆర్.ఎం హై స్కూల్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, నగర మేయర్ గంగాడ సుజాతలతో కలసి పాల్గొని ఈ సందర్భంగా నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ మినీ స్టేడియం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం అనుబంధాల రంగాల రైతులు ఉపయోగించే యంత్రాలపై జీఎస్టీ12 శాతం నుండి 5 శాతం తగ్గింపు జరగడం వలన వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయన్నారు. 2016లో ప్రధానమంత్రి నరేంద్ర మోడి దేశ వ్యాప్తంగా అన్నీ రాష్ట్రాల్లో జీఎస్టీని అమలులోకి తేవడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ, దాని అనుబంధ రంగాలకు సంబంధించిన పరికరాల పై గతంలో 12- 18 శాతం వున్న పన్ను ను 5 శాతంకు తగ్గించడమైనది. ఈ తగ్గింపు వలన రైతులకు ఆదా అవడం జరుగుతుందన్నారు. అన్నీ వర్గాల ప్రజలు ఈ జిఎస్టి తగ్గింపు పై పూర్తిగా అవగాహన చేసుకొని తగ్గింపు ఫలాలను పొందాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మకమైన మార్పు నాంది పలుకుతూ రెండు స్లాబులకే పరిమితం చేయడం వలన అన్నీ వర్గాల ప్రజలు వినియోగించే వస్తువల రెట్లు గణనీయంగా తగ్గాయని, వీటిపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో గత నెల 22 నుండి నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తగ్గింపు వలన ప్రతి కుటుంబానికి నెలకు 5వేల రూపాయల నుండి 12వేల రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. వ్యవసాయం దాని అనుబంధ రంగాల పరికరాల పై తగ్గింపు పై రైతులకు అవగాహన కల్పించేలా లక్ష్యంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని జరుపుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు పూర్తిగా అవగాహన చేసుకుని జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను పొందాలని తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. జీఎస్టీ 2.0 లో రైతులకు పెద్దఎత్తున లబ్ది చేకూరేలా పన్నుల స్లాబులను తగ్గించారన్నారు. సాగులో రైతులకు అవసరమైన పరికరాలు, డ్రిప్, స్ప్రింక్లర్లు, ట్రాక్టర్లు, వాటి విడిభాగాలు, డ్రోన్లు, యాంత్రీకరణకు సంబందించిన వరికోత యంత్రాలు, తదితర యంత్ర పరికరాలలో జీఎస్టీ తగ్గింపు లబ్ది ఎక్కువగా ఉంటుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యతను ఇస్తూ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలుపుతున్నారన్నారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ రైతు బాగుంటే ప్రజలు బాగుంటారని, జీఎస్టీలో స్లాబులు తగ్గింపు కారణంగా రైతులు వినియోగించే సాగు పరికరాల నుండి టాక్టర్ వంటి పెద్ద వస్తువుల వరకు అన్నిరకాల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయన్నారు. జీఎస్టీ తగ్గింపు ఫలాలు సద్వినియోగం చేసుకునేలా ప్రతి రైతు తగ్గింపు పై అవగాహన కలిగి వుండాలన్నారు. ఈ సందర్భంగా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ముద్రించిన వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి డా గొట్టిపాటి లక్ష్మీ, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాసరావు, పశు సంవర్థక శాఖ జేడి వెంకటేశ్వరరావు, మత్స్యశాఖ జేడి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానశాఖ అధికారి గోపి చంద్, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పిడి శ్రీనివాసరావు, ఆగ్రో అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపుతున్న ప్రకాశం జిల్లా పోలీసులు

## ప్రత్యేకంగా శిక్షణ పొందిన పోలీస్ స్నిఫర్ డాగ్ ఫ్రాక్సీతో పార్సెల్ సర్వీసులలో విస్తృత తనిఖీలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 3)**

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో ఒంగోలు టౌన్ లో మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో, నిషేధిత వస్తువులు, గంజాయి, మాదకద్రవ్యాలను గుర్తించడానికి ప్రత్యేక శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ ఫ్రాక్సీ కూడా పోలీస్ పక్కన నిలిచింది. పోలీసులు ఒంగోలు పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్లలో విస్తృత తనిఖీలను నిర్వహించారు. బస్టాండ్, రైల్వే స్టేషను ఆవరణలోని పార్సెల్ కేంద్రాలను సమగ్రంగా పరిశీలించి, అనుమానాస్పదంగా పార్సెల్ గురించి తనిఖీ చేయడం జరిగింది అంతేకాకుండా పార్సిల్ కేంద్రాలలో పనిచేసే వారికి కూడ తగిన సూచనలు చేయడం జరిగింది పార్సల్ ఇచ్చే లేదా తీసుకుంటున్న వ్యక్తుల సరైన వివరాలను నమోదు చేసుకోవాలని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల లగేజీని తనిఖీ చేశారు. ఈ చర్యల ద్వారా, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నివారించడం, ప్రజల్లో అవగాహన పెంపొందించడం, మరియు నియమాలను ఉల్లంఘించే వ్యక్తులపై కఠినంగా చర్యలు తీసుకోవటం జరుగుతుంది. ప్రయాణికులు, పార్సెల్ వినియోగదారులు, తమ సరుకులు సురక్షితంగా, నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయో తెలుసుకోవడం ద్వారా పోలీసులు చేపడుతున్న చర్యల్లో సహకారం అందించాలన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిరంతర నిఘా, చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది. గంజాయి, మాదకద్రవ్యాలు , నిషేదిత వస్తువులు, సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266 కు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారాన్ని అధికారులు బాధ్యతగా తీసుకోవాలి

## ప్రజా దర్బార్‌లో అర్జీలు స్వీకరించి పరిష్కారానికి ఆదేశించిన చీఫ్ విప్ జీవీ




**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, అక్టోబర్ 3)**

నియోజకవర్గంలోని అన్ని విభాగాల అధికారులు వారివారి వద్దకు వచ్చే ప్రజా సమస్యల పరి ష్కారాన్ని బాధ్యతగా తీసుకోవాలని వినుకొండ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. అలా కాకుండా వినతులపై అలసత్వం వహించే వారిని, కష్టం చెప్పుకోవడానికి వచ్చే ప్రజల్ని మళ్లీమళ్లీ తిప్పించే వారిపై ఇక నుంచి కఠిన వైఖరిని తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. శుక్రవారం తన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు చీఫ్‌విప్ జీవీ ఆంజనే యులు. వివిధ సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గవ్యాప్తంగా తరలివచ్చిన ప్రజలు ఆయనను కలిసి పలు వినతిపత్రాలు అందించారు. అవన్నీ పరిశీలించిన అనంతరం సంబంధిత ప్రభుత్వ శాఖలకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మొత్తంగా రెవెన్యూ, విద్యుత్, మున్సిపాలిటీ సహా వివిధ సమస్యలపై 41 అర్జీలు వచ్చాయి.

# రైతులకు సక్రమంగా ఎరువులు అందించాలి

## ఎరువుల బ్లాక్ మార్కెట్లో తరలించినా అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావుతో మాట్లాడిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ




**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, అక్టోబర్ 3)**

రైతులకు కావలసిన యూరియా, డిఏపి ఎరువులు సక్రమంగా సరఫరా చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఆయన దృష్టికి వచ్చిన ఎరువుల సమస్యలపై శుక్రవారం వ్యవసాయ కమిషనర్ ఢిల్లీ రావు, జగ్గారావులతో చీఫ్ విప్ జీవీ ఫోన్ కాల్‌లో మాట్లాడారు. రైతు పంట సాగు అవసరాన్ని బట్టి ఎరువులు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సొసైటీ వద్ద ఎరువులు తీసుకోవడానికి వచ్చిన రైతులకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలించిన, అధిక ధరలకు విక్రయించిన, ఒకరికి ఎక్కువ మొత్తంలో ఎరువులు ఇచ్చిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పల్నాడు జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని ఇక్కడ రైతులు కావాల్సిన ఎరువులు కొరత లేకుండా పంట సాగు చేసుకునే ప్రతి రైతుకు అవసరాన్ని బట్టి ఎరువులు అందించాలన్నారు. అనంతరం వినుకొండ నియోజకవర్గం లోని సొసైటీ %జజుూ% లతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నియోజకవర్గంలోని సొసైటీలో రైతులకు ఎరువులు అందించాలని అందుకు భిన్నంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సొసైటీ పరిధిలోని రైతులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.